ఆదివారం 22 సెప్టెంబర్ 2024 https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## ఏదైనా.. శాస్త్రోక్తంగానే!

- విస్తృత సంప్రదింపుల తరువాతే తిరుమల సంప్రోక్షణ
- అపచార పరిహార చర్యలపై చంద్రబాబు సూచన

4 లో

## మానవత్వం పరిమళించె..!

మంచి ప్రభుత్వం.. మంచి నాయకుడు!

- ప్రాణాపాయం నుంచి పసిబాలుడు పదిలం
- సమస్య తెలియగానే స్పందించిన చంద్రన్న
- ఉరుకులు పరుగులు పెట్టిన సీఎంఆర్ఎఫ్



- వివరాలు 2 లో..

# దేవదేవుడే.. నాతో చెప్పించాడేమో..

- దైవత్వాన్ని విశ్వసించే వ్యక్తిగా అలాగే అనుకుంటున్నా
- మనం మనుషులం.. నిమిత్తమాత్రులం
- పవిత్రతా పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తా..
- ప్రజల సెంటిమెంట్‌పై వైసీపీది లెక్కలేనితనం..
- లడ్డూ తయారీలో వాడే నెయ్యిలో రివర్స్ టెండర్లా?
- వెంకన్నకు అపచారం చేసిన ఎవ్వరినీ వదిలేది లేదు
- తదుపరి చర్యలపై ఆగమ పెద్దలతో చర్చిస్తున్నాం..
- తిరుమల ఘటనపై మీడియాతో ముఖ్యమంత్రి చిట్‌చాట్

2 లో



## 25న ఫ్లడ్ రిలీఫ్!

- బాధితులకు పరిహారం అందించాలని ముఖ్యమంత్రి నిర్ణయం
- ఎన్యూమరేషన్ పూర్తి, సాయం అందచేతపై చంద్రబాబు సమీక్ష

6 లో



## పొలిటికల్ పెన్‌కౌంటర్



కక్ష తీర్చుకోవడం కోసమే జగన్‌మీద అసత్య ఆరోపణలు చేస్తున్నారంటూ అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలను జనం జోకుల్లా తీసుకుంటున్నారు. చంద్రబాబు స్మరణకైనా అర్హతలేని రాజకీయ బఫూన్లు.. తిరుమల అపచారంపై మాట్లాడటం విడ్డూరమేనంటున్నారు రాష్ట్ర ప్రజలు.

అల్లుల్లపై అస్త్రాలను
వదలబోడు చంద్రుడు!
కక్ష్యా కార్పణ్యాలకు
మీ జలగే.. కారకుడు!?

గంటా అరగంటలోన
చక్కబెట్టు పనికాదోయ్!
హంబ'టోళ్ల కాంబోతుకు
జనంలోన విలువేదోయ్!!

ఏనాటికి ఫ్యానుటీము
కాదు కదా సమవృష్టి?
సమరాంగణ క్షేత్రంలో
వైసీపీ.. మరగజ్జి?!!

అపరాధం చేసికూడ
అసత్యాలు పలుకకు..!
స్వామి స్మరణ అర్హతేది..
భ్రష్టులకు.. దుష్టులకు?

-మహాదేవ

## ఇరుకు వంతెనతో ఇబ్బందులు



- రేవేంద్రపాడు వద్ద కొత్త వంతెన నిర్మించండి
- ఇసుక లారీ యజమానుల సమస్యలు పరిష్కరించాలి
- 34వ రోజు మంత్రి నారా లోకేష్ "ప్రజాదర్బార్"కు విన్నపాలు
- సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి హామీ

- వివరాలు 5 లో..

పెట్టుబడిదారులు నేరుగా ప్రభుత్వంతో చర్చించేందుకు

## కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటు



- 20 లక్షల ఉద్యోగాల కల్పనే మా లక్ష్యం
- విజయవాడలో నిర్వహించిన సీఐఐ సమావేశంలో మంత్రి నారా లోకేష్
- ఏపీలో పెట్టుబడులకు పారిశ్రామికవేత్తల సంసిద్ధత

4 లో

## మరోసారి మానవత్వం చాటుకున్న మంత్రి లోకేష్

- రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ వేముల నాగరాజు వైద్యానికి సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం
- ట్విట్టర్ ద్వారా మంత్రికి విన్నవించిన కుటుంబీకులు
- వెంటనే స్పందించి రూ.7 లక్షలు సాయం అందించిన వైనం
- "ప్రజాదర్బార్"లో మంత్రి లోకేష్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు

4



## ఏడు కొండలవాడా.. క్షమించు!



- నేటి నుంచి డిప్యూటీ సీఎం పవన్ 11 రోజుల ప్రాయశ్చిత్త దీక్ష
- అనంతరం తిరుమల శ్రీవారి దర్శనం

6

## టీటీడీలో అవినీతి, దుర్మార్గాలపై ఉన్నతస్థాయి విచారణ జరిపించాలి

- జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో అక్కడ మాఫియా రాజ్యమేలింది
- కల్తీ లడ్డూలతో దేశ వ్యాప్తంగా భక్తుల ఆగ్రహానికి గురయ్యాడు
- రోజా దర్శనం టికెట్లు అమ్ముకుని ప్రతిరోజూ లక్షలు స్వాహా చేసింది
- కలాధర్ ట్రావెల్స్‌కు 800 టికెట్లు కేటాయించారు.. దాని వెనుక పెద్దిరెడ్డి



- విజయసాయి కుమార్తె అక్రమ కట్టడాన్ని కూల్చకుండా ముద్దుపెట్టుకుంటారా?
- బ్రహ్మోత్సవాలకు ముందే తిరుమల ఆలయ సంప్రోక్షణ జరిపించాలి
- తనపై విచారణ వద్దని వైవీ హైకోర్టును ఆశ్రయించడం సిగ్గుచేటు
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

6

చైతన్యరథం

# దేవదేవుడే.. నాతో చెప్పించాడేమో..

- దైవత్వాన్ని విశ్వసించే వ్యక్తిగా అలాగే అనుకుంటున్నా
- మనం మనుషులం.. నిమిత్తమాత్రులం
- పవిత్రతా పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తా..
- ప్రజల సెంటిమెంట్‌పై వైసీపీది లెక్కలేనితనం..
- లడ్డూ తయారీలో వాడే నెయ్యిలో రివర్స్ టెండర్లా?
- వెంకన్నకు అపచారం చేసిన ఎవ్వరినీ వదిలేది లేదు
- తదుపరి చర్యలపై ఆగమ పెద్దలతో చర్చిస్తున్నాం..
- తిరుమల ఘటనపై మీడియాతో ముఖ్యమంత్రి చిట్‌చాట్



అమరావతి (చైతన్య రథం): ప్రతి మతానికీ కొన్ని సంప్రదాయాలు, కట్టుబాట్లు ఉంటాయి. మతం ఏదైనా వాటిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైనే ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. దేవాలయాల పవిత్రత, భక్తుల మనోభావాలను కాపాడేందుకు తాను అత్యంత ప్రాధాన్యత ఇస్తానని చంద్రబాబు వ్యాఖ్యానించారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం సందర్శకుల నుంచి వినతులు స్వీకరించిన చంద్రబాబు, అనంతరం మీడియా ప్రతినిధులతో కొద్దిసేపు ముచ్చటించారు. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో స్వామికి అపచారం జరిగిందన్న ఉదంతం దేశవ్యాప్తంగా సంచలనమైంది. ఆ అంశంలో ముఖ్యమంత్రిగా తన అభిప్రాయాలు, ప్రభుత్వపరంగా తీసుకునే చర్యలను చంద్రబాబు మీడియాకు వివరించారు. 'గత ప్రభుత్వం హయాంలో దేవాలయాల్లో అనేక అపచారాలు జరిగాయి. రామతీర్థంలో రామచంద్రమూర్తి విగ్రహాన్ని ధ్వంసం చేసి.. తల తొలిగించినా ఆనాటి ప్రభుత్వం పట్టించుకోలేదు. కనీసం చర్యలు తీసుకోలేదు. ఇలా ఒక్కటని కాదు, నాటి ప్రభుత్వం చెయ్యని తప్పులేదు. నాడు ప్రజల మనోభావాలతో పాలకులు ఆడుకున్నారు. ప్రజల మనోభావాలకు ఎలాంటి విలువా ఇవ్వలేదు. పోలవరం, అమరావతిని నాశనం చేసి, ప్రశ్నించిన వారిపై ఎదురుదాడి చేసి తప్పుడు ప్రచారానికి పాల్పడ్డారు. సొంత బాబాయి హత్య విషయంలో ఎలా బుకాయించారో.... నేడు ప్రకాశం బ్యారేజ్‌కు హాని తలపెట్టి.. బోట్ల విషయంలోనూ అలాగే మాట్లాడుతున్నారు. వైసీపీ నాయకులు నేరాలు చేసి.. ఎదురుదాడి, బుకాయింపు, ఫేక్ ప్రచారం స్కీములు ప్రయోగిస్తున్నారు తప్ప.. సమాజం పట్ల బాధ్యత అనేది లేదు. అందుకే వీళ్లను కొలంబియా నేరస్తుడు, మాఫియా డాన్ పాబ్లో ఎస్కోబార్‌తో పోల్చాల్సివచ్చింది?' అని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర స్వరంతో వ్యాఖ్యానించారు.

'తిరుమల శ్రీవారి ప్రసాదం విషయంలో అపవిత్ర పదార్థాలను నిర్ధారిస్తూ ఎన్‌డిడిబి నివేదిక ఇస్తే.. దానికి సమాధానం చెప్పకుండా బుకాయించేవాళ్లను ఏమనాలి? కిలో ఆవు నెయ్యి రూ.320కు ఎలా వస్తుంది? శ్రీవారికి నైవేద్యంగా పెట్టే లడ్డూ తయారీలో రివర్స్ టెండర్లు ఏంటి? పరమ పవిత్ర పుణ్యక్షేత్రం దగ్గర తీసుకునే నిర్ణయాల్లో ఒళ్లు దగ్గర పెట్టుకోవాలి కదా! తప్పు చేసింది కాక, ఇది డైవర్షన్ పాలిటిక్స్ అని సిగ్గులేకుండా ఎలా చెపుతారు?

ప్రభుత్వం మారిన వెంటనే తిరుమల ప్రక్షాళన చేయాలని కొత్త ఈవోకు చెప్పాను. ఆయన అనేక చర్యలు తీసుకున్నారు. లడ్డూ నాణ్యత పెంచారు. పలు కంపెనీలను బ్లాక్ లిస్టులో పెట్టారు. లడ్డూ నాణ్యత కోసం నందినినుంచి మళ్లీ నెయ్యి కొనుగోలు చేశారు. టీటీడీ ఈవోకు అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తూ.. ప్రక్షాళన చేశారేకానీ ఇవన్నీ రోజూ బయటకు వచ్చి చెప్పలేదు. ఆయన తన పని చేసుకుంటూ వెళ్తున్నారు. ఇప్పుడు ఆ ఏడుకొండల వాడే నాతో లడ్డూ అపవిత్రతపై మాట్లాడించాడేమో! ఆ దేవుడు నా నోటి నుంచి నిజాలు చెప్పించాడేమో! మనం నిమిత్తమాత్రులం. దేవుడే అన్నీ చేయిస్తాడు. ఇదీ అంతే అనుకుంటున్నా' అని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు.

'టీటీడీ విషయంలో తదుపరి ఏం చెయ్యాలి? ఎలా చెయ్యాలి? అనేది చర్చిస్తున్నట్టు సీఎం చంద్రబాబు వెల్లడించారు. జీయర్లు, కంచి పీఠాధిపతులు, సనాతన ధర్మ పండితులతో చర్చించి సంప్రోక్షణ ఎలా ఉండాలో నిర్ణయిస్తామన్నారు. ఇప్పటికే ఆ దిశగా ఆలోచనలు చేస్తున్నాం. సుబ్బారెడ్డికి వాళ్లు ఎలా సర్టిఫికెట్ ఇస్తారు? తిరుమలలో ఏం సంప్రదాయాలను వీళ్లు పాటించారు.? తిరుమల సెట్ ఇంట్లో వేసుకున్నవాడిని ఏమనాలి? కేరళ గురువాయూర్ టెంపుల్‌లో దర్శనానికి చొక్కా విప్పి వెళ్లాలి. ఎంత పెద్దవాళ్లయినా, గొప్పవాళ్లయినా ఆ సంప్రదాయాన్ని పాటించాల్సిందే. ప్రతి మతానికి కొన్ని ఆచారాలు, సాంప్రదాయాలు ఉన్నాయి. వాటిని ప్రతి ఒక్కరూ గౌరవించాలి. శ్రీవారి లడ్డుకంటే బాగా చేయాలని చాలామంది ప్రయత్నం చేశారు. కానీ సాధ్యం కాలేదు. వందల ఏళ్లుగా శ్రీవారి లడ్డూ అక్కడ తయారవుతోంది. అయోధ్యలో కూడా తిరుమల లాంటి లడ్డు తయారు చేయాలని చూశారు. ఇక్కడ నుంచి కార్మికులను తీసుకువెళ్లారు. కానీ సాధ్యం కాలేదు. ఈ విషయం నాకు అక్కడి వారే చెప్పారు. అంత మహత్యమున్న ప్రసాదం అది. గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి.. ఏడు కొండలు ఎందుకు? రెండు కొండలు చాలు అన్నాడు. అప్పుడు వ్యతిరేకించాం, పోరాడాం. అమరావతిలో రూ.250 కోట్లతో శ్రీవారి టెంపుల్ కడదామనుకుంటే దాన్ని కుదించారు. అలాంటివాళ్లే మళ్లీ ఇప్పుడు పెద్దపెద్ద మాటలు చెపుతున్నారు. రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో ప్రసాదాల నాణ్యతా పరీక్షలు, అవసరమైన సంప్రోక్షణ కార్యక్రమాలు చేపడతాం' అని ముఖ్యమంత్రి తెలిపారు. విజయవాడ సహా పలు ప్రాంతాల్లో వరద బాధితులకు వేగంగా సాయం అందేలా చూస్తున్నామని, మానవీయ కోణంలో సాయం అందిస్తున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు.

# మానవత్వం పరిమళించె..!

## మంచి ప్రభుత్వం.. మంచి నాయకుడు!

- ప్రాణాపాయం నుంచి పసిబాలుడు పదిలం
- సమస్య తెలియగానే స్పందించిన చంద్రన్న
- ఉరుకులు పరుగులు పెట్టిన సీఎంఆర్‌ఎఫ్



అమరావతి (చైతన్య రథం): 'మీకు నేనున్నాను. ధైర్యంగా ఉండండి'. పాలకపక్షంలోవున్నా.. విపక్షంలోవున్నా. -రాష్ట్ర ప్రజలకు చంద్రన్న పదేపదే చెప్పే చిన్న మాట. ప్రజలకది పెద్ద భరోసా. ఆ మాట ఆయన పెదాలనుంచి వచ్చేది కాదు, గుండెల్లోతుల్లోంచి వచ్చేదే. ప్రజలు గెలిపించలేదు కనుక మనకెందుకులే అని ఊరుకోలేదు. గెలిచేశాం కదా.. పట్టించుకోకున్నా ఫరవాలేదనీ ఆయన అనుకోలేదు. 40ఏళ్ల సుదీర్ఘ రాజకీయానుభవంలో ప్రజలే ఆయన బలం. ఆయనే ప్రజాబలం! నిరంతరం రాష్ట్ర ప్రజల కోసమే ఆలోచించే ముఖ్యమంత్రే అయినా.. కొన్నిసార్లు చాలా చిన్ని విషయాల్లో కూడా చంద్రన్న తీసుకునే జాగ్రత్తలు.. చూపించే మానవతాకోణం సామాన్యులకు పెద్ద పణిలే!



ఓ మూడేళ్ల చిన్నారి ప్రాణాలు కాపాడటం కోసం ప్రభుత్వాన్నే పరిగెత్తించిన అరుదైన ఘట్టం ఈమధ్యే ఆవిష్కృతమైంది. ముఖ్యమంత్రిగా చంద్రన్న చెప్పారంటే శాసనమే కనుక.. ఉన్నత వైద్యబృందం చిన్నారి ఇంటికే పరుగులు పెట్టింది. ప్రాణాపాయంలోవున్న బాలుడిని రక్షించి కొత్త ఊపిర్లూదింది. తెలుగు సినిమాల్లో ఇలాంటి దృశ్యాలు, ఘట్టాలు సాధారణమే కావొచ్చు. కానీ, రియల్ లైఫ్‌లో ఇదొక అరుదైన ఘట్టమే. అదీ -విజయవాడలో చోటుచేసుకుంది. విజయవాడలోని పాతరాజేశ్వరిపేటకు చెందిన లోకేష్ అనే వ్యక్తికి దేవాన్ష్ అనే మూడేళ్ల కుమారుడున్నాడు. ఆ బాలుడు గత కొన్ని రోజులుగా టైఫాయిడ్‌తో బాధపడుతున్నాడు. పలు ఆసుపత్రుల్లో చికిత్స తీసుకున్నా ఆ బాలుడు తేరుకోలేదు. జ్వరం తీవ్రత ఎక్కువవడంతో 14శాతం ఉండాల్సిన హిమోగ్లోబిన్ 4 శాతానికి పడిపోయింది. దీంతో దేవాన్ష్ ఆరోగ్య పరిస్థితి ఆందోళకరమైంది. కొడుకు దక్కుతాడో, లేదోనన్న పుట్టెడు దు:ఖంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు. ఏంచేయాలో పాలుపోని స్థితి.

విషయం సీఎం పేషీలోని వైద్య విభాగం అధికారులకు చేరింది. బాలుడి పరిస్థితిని సీఎం చంద్రబాబు దృష్టికి తేవడంతో చలించిపోయిన చంద్రబాబు, దేవాన్ష్‌కు మంచి వైద్యం అందేలా చూడమని ఆదేశించారు. ఆ పిల్లాడి ప్రాణాలు కాపాడటానికి సీఎంఓ అధికారులు బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. అంతే, చంద్రబాబు



ఆదేశాలతో సీఎంవో వైద్య విభాగం మెడికల్ టీం నేరుగా ఆ పిల్లాడి ఇంటికి వెళ్లింది. అవసరమైన పరీక్షలు చేయించి.. మెరుగైన వైద్యం కోసం యుద్ధప్రాతిపదికన ఎల్‌ఓసి ఇచ్చి నగరంలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించింది. విజయవాడ ఏలూరు రోడ్డులోని రెయిన్ బో ఆసుపత్రిలో ఆగస్టు 31న చేర్పించి దాదాపు 11 రోజులపాటు దేవాన్ష్‌కు చికిత్స ఇప్పించారు. ఆరోగ్యం కుదుటపడిన దేవాన్ష్ క్షేమంగా ఇంటికి చేరాడు. చికిత్స అందుతున్న 11 రోజులపాటు దేవాన్ష్ ఆరోగ్య పరిస్థితిపై సీఎంఆర్‌ఎఫ్ విభాగం ఆస్పత్రి యాజమాన్యంతో సంప్రదించి.. ఎప్పటికప్పుడు బాలుడి ఆరోగ్య పరిస్థితిని సీఎంకు నివేదించారు. దేవాన్ష్ మళ్లీ పూర్తి ఆరోగ్యవంతుడయ్యాడు. తల్లిదండ్రుల ముఖంలో ఆనందం వెల్లివిరిసింది. తమ బిడ్డకు పునర్జన్మనిచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు, చొరవ తీసుకున్న సీఎంఆర్‌ఎఫ్ విభాగాధికారులకు దేవాన్ష్ తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ దృశ్యాలను కళ్లారా చూసిన ఆ బాలుడి ఇంటి సమీప ప్రజలు.. 'చంద్రన్నా, నువ్వుంటే చాలు.. ధైర్యంగా ఉంటాం' అంటూ నిండుమనసుతో అభినందిస్తున్నారు.

# చంద్రన్నా.. నువ్వే మాకు దిక్కు!



- నేరుగా సీఎంకు అర్జీలిచ్చిన బాధిత ప్రజలు
- పార్టీ కేంద్ర కార్యాలయంలో వినతుల స్వీకరణ

అమరావతి (చైతన్య రథం): మంగళగిరిలోని తెలుగుదేశం కేంద్ర కార్యాలయంలో సీఎం చంద్రబాబు శనివారం ప్రజలనుంచి వినతులు స్వీకరించారు. దివ్యాంగులు, వృద్ధులు, వివిధ సమస్యలతో వచ్చిన బాధితుల నుంచి అర్జీలు తీసుకుని పరిష్కారానికి హామీ ఇచ్చారు. తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతన్న వారికి సాయం అందించారు. భూముల రీసర్వేలో భూమి కోల్పోయిన వారు, ఆన్‌లైన్ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు సీఎంకు ఫిర్యాదు చేశారు. అన్న క్యాంటీన్, వరద బాధితుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి దాతలు అందించిన విరాళాలను సీఎం చంద్రబాబు స్వీకరించారు.

కాకాని మండలం తక్కెళ్లపాడుకు చెందిన ఇరుకులపాటి అరుణ తన తల్లిదండ్రుల నుంచి సంక్రమించిన భూమిని తనకు ఆన్‌లైన్ చేయకుండా అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని, తన సమస్యను పరిష్కరించాలని కోరారు. మైలవరం మండలం, గణపవరం గ్రామానికి చెందిన ఎమ్ శ్రీధర్ తన సమస్యపై ముఖ్యమంత్రికి అర్జీని ఇస్తూ....తన భార్యపై 3 ఎకరాల 69 సెంట్ల భూమి ఉందని, గత ప్రభుత్వంలో చేపట్టిన రీసర్వేలో 60 సెంట్లు తగ్గించి 3 ఎకరాల 9 సెంట్లకు మాత్రమే పట్టాదారు పుస్తకం ఇచ్చి సరిహద్దు రాళ్లు పాతారని చెప్పుకున్నాడు. రీసర్వేలో కోల్పోయిన 60 సెంట్ల భూమి తిరిగి తనకు దక్కేలా చేయాలని విన్నవించారు. రేపల్లె నియోజకవర్గం కావూరుకు చెందిన ఆవుల విజయమ్మ అనే వృద్ధురాలు వరద బాధితులకు రూ.లక్ష, అన్నక్యాంటీన్‌కు రూ.10 వేలు, నరసన్నపేటకు చెందిన ముంతా రామకృష్ణ రూ.25 వేలు, నరసింహరాజు రూ.50 వేలు విరాళం అందించారు. వీరికి సీఎం చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు.





సాయం చేయడానికి వయసు కాదురా.. కావాల్సింది మనసు. బాధితులకు సాయం చేయాలన్న నీ ఆలోచన భేష్.



కష్టంలో ఉన్నవాళ్ల కోసం కదిలొచ్చేవాళ్లంతా గొప్పవాళ్లే. కొందరి కష్టం అందరి కష్టంగా.. దాతలంతా ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలివ్వడం గొప్ప అనుభూతినిస్తుంది. విరాళమిచ్చిన దాతృత్వం వృధాపోదు. ధన్యవాదాలు.







# ఏదైనా.. శాస్త్రోక్తంగానే!

- విస్తృత సంప్రదింపుల తరువాతే తిరుమల సంప్రోక్షణ
- అపచార పరిహార చర్యలపై చంద్రబాబు సూచన
- ఆగమ సలహాదారులు, అర్చకులతో తితిదే భేటీ
- ముఖ్యమంత్రికి వివరాలు సమర్పించిన ఈవో శ్యామలరావు
- నేడు మరిన్ని వివరాలు అందిస్తామని వెల్లడి
- పరిస్థితిని మంత్రులతో సమీక్షించిన చంద్రబాబు
- లడ్డూ ప్రసాదం పవిత్రతను పునరుద్ధరించాం: తితిదే



అమరావతి (చైతన్య రథం): తిరుమల వెంకన్నకు అపచారం జరిగిందన్న అంశం దేశవ్యాప్తంగా భగ్గుమంటోంది. స్వామికి జరిగిన అపచారంపై సాధుసంతులు, పండితులు, పీఠాధిపతులు, ప్రము ఖులు, కోట్లాది గోవిందుని భక్తులు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ దురాఘతానికి పాల్పడిన వాళ్లను కఠినంగా శిక్షించి, తిరుమలకు పవిత్రత చేకూర్చేందుకు శాస్త్రోక్తంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఇదిలావుంటే, స్వామికి జరిగిన అపచారంపై ఎలాంటి పరిహార చర్యలు తీసుకోవాలన్న అంశంపై టీటీడీ హైరానా పడుతోంది. టీటీడీ పరిపాలన భవనంలో శనివారం ఉదయం ఆగమ సలహాదారులు, అర్చకులతో సమావేశం నిర్వహించారు.సుదీర్ఘంగా చర్చలు జరిగినప్పటికీ.. తిరుమల లడ్డూ అపచారం పరిష్కృతిపై చర్చలు కొలిక్కిరాలేదు. సంతృప్తికర మైన సమాధానం సైతం లభించలేదని తెలుస్తోంది. అపచార పరిహారం చేసేందుకు ఆగమ కమిటీ పలు సూచనలు చేసినప్పటికీ.. సంప్రోక్షణ యాగం నిర్వహణపై చర్చల్లో స్పష్టత రాలేదని సమాచారం. ఆదివారం మరోసారి ఆగమ సలహాదారులు, అర్చకులతో టీటీడీ ఈవో శ్యామలరావు సమావేశం కానున్నారు. భక్తుల దర్శనా లతో ముడిపడిన వ్యవహారం కావడంతో.. సంప్రోక్షణ యాగం అంశంపై ఒక నిర్ణయానికి రాలేకపోయారని తెలుస్తోంది. అయితే ఇదే విషయాన్ని టీటీడీ ఈవో శ్యామలరావు ముఖ్యమంత్రి చంద్ర బాబు దృష్టికి తీసుకెళ్లాని టీటీడీ వర్గాలు చెబుతున్నాయి.

టీటీడీ నుంచి అందిన సమాచారాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు సహచర మంత్రులు, అధికారులకు వివరించి పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. లడ్డూ తయారీలో కల్తీ పదార్థాల వాడకం అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు టీటీడీ ఈవో ప్రాథమిక నివేదిక ఇవ్వడం తెలిసిందే. మరింత సమాచారాన్ని టీటీడీ అధికారులు ముఖ్యమంత్రికి ఆదివారం సమర్పించనున్నారు. ఈ పరిణామాల తోపాటు శ్రీవారి ఆలయ సంప్రోక్షణ విషయంలో ఈవో శ్యామలరావునుంచి అందిన సమావేశ సారాంశం, వివరాలను సైతం మంత్రులతో చంద్రబాబు చర్చించారు. మరింత విస్తృత సంప్రదింపుల తర్వాత సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించాలని టీటీడీకి ముఖ్యమంత్రి సూచించినట్టు తెలుస్తోంది. తిరుమల పవిత్రత కాపాడే విషయంలో శాస్త్రోక్తమైన చర్యలే తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

### లడ్డూ ప్రసాదం పవిత్రతను పునరుద్ధరించాం: తితిదే

ఇదిలావుంటే, శ్రీవారి లడ్డూ అపవిత్రంపై వస్తున్న అనుమానాలను నివృత్తి చేస్తూ తితిదే "ఎక్స్" వేదికగా స్పందించింది. శ్రీవారి లడ్డూ ప్రసాదాల పవిత్రత పునరుద్ధరించామంటూ ఓ పోస్టు పెట్టింది. గతంలో ఉపయోగించిన నెయ్యి, ప్రస్తుతం వినియోగించిన నెయ్యి వివరాలను ఆ పోస్టులో వివరించింది. నెయ్యి కల్తీని నిర్ధారించిన ల్యాబ్ రిపోర్టును తితిదే 'ఎక్స్'లో పోస్టు చేసింది. నందిని డెయిరీ నెయ్యి ల్యాబ్ రిపోర్టును కూడా పక్కనే పోస్టు చేస్తూ..లడ్డూ నాణ్యతపై భక్తుల్లో ఉన్న అపోహలు తొలగించేందుకు తితిదే ప్రయత్నించింది.

# మరోసారి మానవత్వం చాటుకున్న మంత్రి లోకేష్



- రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ వేముల నాగరాజు వైద్యానికి సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం
- ట్విట్టర్ ద్వారా మంత్రికి విన్నవించిన కుటుంబీకులు
- వెంటనే స్పందించి రూ.7 లక్షలు సాయం అందించిన వైనం
- "ప్రజాదర్బార్"లో మంత్రి లోకేష్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు

ఉండవల్లి(చైతన్యరథం):విద్య,ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మరో సారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రకాశం జిల్లా పుల్లలచెరువుకు చెందిన వేముల నాగరాజు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. తలకు బలమైన గాయం కావడంతో కోమాలోకి వెళ్లారు.

బీసీ సామాజికవర్గానికి చెందిన నాగరాజు ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే. ఏంచేయాలో పాలుపోని కుటుంబ సభ్యులు.. వైద్యానికి సాయం అందించి తమ కుమారుడుకి ప్రాణా పాయంనుంచి తప్పించాలని ట్విట్టర్ ద్వారా మంత్రి నారా లోకేష్‌కు విన్నవించారు. వెంటనే స్పందించిన నారా లోకేష్.. సీఎం ఆర్ఎఫ్ ద్వారా రూ.7 లక్షల సాయం అందించి ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచారు. మంత్రి సాయంతో నాగరాజు ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డాడని, కోమా నుంచి కోలుకుంటున్నాడని కుటుంబసభ్యులు తెలిపారు. శనివారం ఉదయం నిర్వహించిన "ప్రజాదర్బార్"లో వారు మంత్రి లోకేష్‌ను కలిసి తమ కుటుంబానికి అండగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ధైర్యంగా ఉండాలని వారికి మంత్రిభరోసా ఇచ్చారు.

## పెట్టుబడిదారులు నేరుగా ప్రభుత్వంతో చర్చించేందుకు

# కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటు




- 20 లక్షల ఉద్యోగాల కల్పనే మా లక్ష్యం
- విజయవాడలో నిర్వహించిన సీఐఐ సమావేశంలో మంత్రి నారా లోకేష్
- ఏపీలో పెట్టుబడులకు పారిశ్రామికవేత్తల సంసిద్ధత

విజయవాడ(చైతన్యరథం): పెట్టుబడుదారులు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై నేరుగా ప్రభుత్వంతో చర్చించేందుకు ఒక కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటుచేయనున్నట్లు విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

విజయవాడలోని తాజ్ వివాంత హోటల్ లో భారత పరిశ్రమల సమాఖ్య (CII) ఆధ్వర్యంలో నిర్వహించిన సదరన్ రీజనల్ కౌన్సిల్ సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. గత ఐదేళ్లలో పారిశ్రామికవేత్తలు ఎదుర్కొన్న ఇబ్బందులు, రాబోయే ఐదేళ్లలో ప్రభుత్వం నుంచి వారు ఏం ఆశిస్తున్నారో ఈ సదస్సులో చర్చించామన్నారు. ఇందుకోసం కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటుచేయాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. పెట్టుబడుదారులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే నేరుగా ప్రభుత్వంతోనే చర్చించవచ్చునన్నారు. కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటుపై వారం రోజుల్లో జీవో ఇస్తామన్నారు. ప్రభుత్వాలు మారవచ్చుకానీ గవర్నెన్స్ అనేది శాశ్వతంగా ఉండాలి.. ఒక ప్రభుత్వం తీసుకున్న పాలసీ నిర్ణయాలు, ఒప్పందాలను వేరే ప్రభుత్వం మార్చడం వల్ల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని మంత్రి లోకేష్ అభిప్రాయపడ్డారు.

### వైకాపా నిర్ణయాల వల్ల దేశానికే చెడ్డపేరు

గత ప్రభుత్వంలో తీసుకున్న పీపీఏల రద్దు నిర్ణయం వల్ల కేవలం రాష్ట్రమే కాకుండా దేశం కూడా నష్టపోయింది. రాబోయే రోజుల్లో అలా జరగకూడదు. రెన్యువబుల్ ఎనర్జీలో గతంలో ఇతర దేశాల నుంచి పెట్టుబడులు పెట్టారు. వైకాపా ప్రభుత్వం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల దేశానికే చెడ్డపేరు వచ్చింది. తిరిగి ఆవిధంగా జరగకుండా కన్సల్టేటివ్ ఫోరమ్ ఏర్పాటు చేస్తాం. మేం లీడ్ చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. కేంద్ర ప్రభుత్వంతో కూడా కలిసికట్టుగా చర్చించి అవసరమైతే చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉందని మంత్రి లోకేష్ అన్నారు.

### 20 లక్షల ఉద్యోగాల కల్పనే మా లక్ష్యం

రాష్ట్రంలో పెద్దఎత్తున పెట్టుబడులను ఆహ్వానిస్తున్నాం. 20 లక్షల ఉద్యోగాల కల్పనే మా లక్ష్యం. దానికి కావాల్సిన రాయితీలు ఇవ్వడంతో పాటు, మౌలిక సౌకర్యాలు, ఎకో సిస్టమ్ ఏర్పాటుచేస్తాం. సదస్సులో పాల్గొన్న పారిశ్రామికవేత్తలు కూడా సానుకూలంగా స్పందించారు. ఏపీలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. గతంలో ఏపీలో పెట్టుబడులు పెట్టిన వారికి రావాల్సిన రాయితీలు, వారితో పెట్టుబడులు పెట్టించేందుకు ఎకనామిక్ డెవలప్ మెంట్ బోర్డులో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తామని వారికి హామీ ఇచ్చాం. గతంలో టీడీపీ హయాంలో ఎకనామిక్ డెవలప్ మెంట్ బోర్డు ఉండేది. సింగిల్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ ఉండేది. గత ప్రభుత్వం ఈడీబీని మూసేసింది. మూసేసిన ఈడీబీని పునరుద్ధరించాం. ఈడీబీలో పనిచేసినవారందరూ పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయారు. వారందరూ ఈడీబీలో పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నారు. ఒక యంగ్ ఐఏఎస్ ఆఫీసర్‌ను ఈడీబీ సీఈవోగా నియమించామని మంత్రి లోకేష్ తెలిపారు.

### నూతన ఆలోచనలతో ముందుకు వెళ్తున్నాం

రాష్ట్రాభివృద్ధిలో సీఐఐ కీలకపాత్ర పోషించాలని సమావేశంలో మంత్రి నారా లోకేష్ కోరారు. విశాఖను ఐటీ హబ్‌గా రూపొందించడంతో పాటు డేటా సెంటర్, ఏఐ యూనివర్సిటీని నెలకొల్పుతామన్నారు. ఆయా జిల్లాల్లో ఉన్న వనరుల ఆధారంగా పరిశ్రమలను ఏర్పాటు చేస్తామన్నారు.నూతన ఆలోచనలతో ముందుకు వెళ్తున్నామని,ఉద్యోగాల కల్పనే ఏకైక అజెండా అని పేర్కొన్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు గల విస్తృత అవకాశాలను భారత పరిశ్రమల సమాఖ్య ప్రతి నిధులకు వివరించారు. ఎంఎస్ఎంఈల అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తామన్నారు.



చైతన్యరథం

# ఇరుకు వంతెనతో ఇబ్బందులు

- రేవేంద్రపాడు వద్ద కొత్త వంతెన నిర్మించండి
- ఇసుక లారీ యజమానుల సమస్యలు పరిష్కరించాలి
- 34వ రోజు మంత్రి నారా లోకేష్ "ప్రజాదర్బార్" కు విన్నపాలు
- సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి హామీ



అమరావతి(చైతన్యరథం):సమస్యల పరిష్కార వేదిక విద్య,ఐటీ,ఎలక్ట్రానిక్స్‌శాఖల మంత్రి నారాలోకేష్ 34వ రోజు "ప్రజాదర్బార్"కు ప్రజల నుంచి పలు విజ్ఞప్తులు వచ్చాయి. ఉండవల్లి నివాసంలో శనివారం జరిగిన "ప్రజాదర్బార్"కు మంగళగిరి నియోజకవర్గంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలివచ్చారు.తాము ఎదుర్కొం టున్న సమస్యలపై మంత్రి నారా లోకేష్‌ను కలిసి విన్నవించారు.ప్రతిఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించిన మంత్రి .. పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు. ఆయా సమస్యలపై అప్పటికప్పుడే సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. దీంతో బాధితులు హర్షం వ్యక్తం చేశా రు. మంగళగిరి నియోజకవర్గం నుంచి వచ్చిన విజ్ఞప్తుల్లో కొన్ని..

## కొత్త వంతెన నిర్మించండి

మంగళగిరి మండలం నూతక్కికి చెందిన విజ్ఞాన విహార పాఠశాల ప్రతినిధులు మంత్రి నారా లోకేష్‌ను కలిశారు. రేవంద్రపాడు వద్ద బకింగ్ హెహామ్ కెనాల్ పై శిథిలావస్థలో ఉన్న పురాతన వంతెనను పునర్ నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. రేవంద్రపాడు వంతెనపై నిత్యం వేలాది మంది ప్రజలు, రైతులు, పాఠశాల, కళా శాలల విద్యార్థులు రాకపోకలు సాగిస్తుంటారని, శిథిలా వస్థలో ఉన్న వంతెనపై ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఇరుకుగా ఉండ టంతో పాటు, తరచు వాహనాలు నిలిచిపోవడం, వంతెన ఇరువైపులా ఆక్రమణల వల్ల ప్రజలు ఇబ్బందు లు పడుతున్నారని వివరించారు. గత ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేదన్నారు. నూతన వంతెన నిర్మించి ప్రజలు, విద్యార్థుల ఇక్కట్లు తొలగిం చాలని కోరారు. మంత్రి స్పందిస్తూ.. వంతెన పునర్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని, అదేవిధంగా నియోజకవర్గ వ్యాప్తంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పను లను త్వరలోనే మొదలుపెడతామని హామీ ఇచ్చారు.

ఆత్మకూరు గ్రామంలో తాతా సాంబశివరావు ఇంటి వద్ద నుంచి ఆర్‌సీఎం చర్చి వరకు ఉన్న మట్టిరోడ్డును ప్రజల సౌకర్యం కోసం బీటీ రోడ్డుగా నిర్మించాలని ఏపీ వ్యవసాయ కార్మికసంఘం గుంటూరు జిల్లా సమితి, గ్రామస్థులు విజ్ఞప్తిచేశారు. వర్షాల సమయంలో మట్టి రోడ్డుపై బురద చేరి వృద్ధులు, పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

ఇంజనీరింగ్ చదివిన తమకు ఉద్యోగ అవకాశం కల్పించాలని చినకాకానికిచెందిన వి.కౌశిక్, వి.కోమలి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటా మని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

గత ప్రభుత్వంలో ఎన్నిమార్లు దరఖాస్తు చేసినా వితంతు పెన్షన్ మంజూరు చేయలేదని, ప్రజాప్రభు త్వంలో తనకు వితంతు పెన్షన్ మంజూరు చేసి ఆదు కోవాలని మంగళగిరికి చెందిన ఎమ్.శివనాగమణి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటా మని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

పరిటాలలోని ఎమ్‌వీఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో ఎంటీయే చదివిన తనకు గత ప్రభుత్వం ఫీజు రీయింబ ర్స్‌మెంట్ చెల్లించని కారణంగా సర్టిఫికెట్లు కాలేజీలో నిలిచిపోయాయని, తన సర్టిఫికెట్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని తాడేపల్లికి చెందిన జి.ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.

## రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన విజ్ఞప్తులు

### ఇసుక లారీ యజమానుల సమస్యలు పరిష్కరించండి

ఇసుక సరఫరాలో లారీ యజమానులు ఎదుర్కొం టున్న సమస్యలను పరిష్కరించాలని కాకినాడకు చెంది న శ్రీలక్ష్మి శ్రీనివాస క్వారీ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసి యేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. లారీ కిరాయిపై జీఎస్టీ రద్దుతో పాటు సెక్యూరిటీ డిపాజిట్‌ను రద్దు చేయాలని కోరారు. ఇసుక సరఫరా ఆన్‌లైన్, ఆఫ్ లైన్ ద్వారా చేసేందుకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

విజయవాడ విద్యాధరపురంలో నివాసం ఉండే తాము ఇటీవల సంభవించిన వరదలకు ఇంట్లోకి నీరు చేరడంతో బంధువుల ఇంట్లో తలదాచుకున్నామని, నష్టపరిహారం అంచనా కోసం అధికారులు వచ్చిన సమయంలో ఇంట్లో లేమని, తమ కుటుంబానికి కూడా నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని షేక్ మలికాబేగం విజ్ఞప్తి చేశారు. పరిశీలించి నష్టపరిహారం అందేలా చూస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో క్యాజువల్ లేబర్లుగా 8నెలల నుంచి పనిచేస్తున్న తమను అర్థంత రంగా విధులు నుంచి తప్పించారని కార్మికులు ఫిర్యా దు చేశారు. తిరిగి విధుల్లోకి తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

గుంటూరు జిల్లా డీఎమ్‌హెచ్‌వో పరిధిలో వివిధ అర్బన్ ప్రైమరీ హెల్త్‌సెంటర్లలో పనిచేస్తున్న డీఈవో లు, ఎల్జీఎస్‌లకు 2023 నవంబర్ నుంచి నిలిచి పోయి న జీతం బకాయిల విడుదలకు చర్యలు తీసు కోవాలని సిబ్బంది విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.

అనారోగ్యంతో బాధపడుతున్న తన సతీమణికి సీ ఎంఆర్‌ఎఫ్ ద్వారా వైద్యసాయం అందించి ఆదుకోవా లని విశాఖజిల్లా యలమంచిలి నియోజకవర్గం అప్పా రాముడుపాలెంకు చెందిన కణితి మురళీకృష్ణ విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

వైసీపీకి చెందిన కొంతమంది గుర్తుతెలియని వ్యక్తు లు తన మల్బరీ షెడ్‌ను తగులబెట్టడంతో భారీగా నష్టపోయాయని, విచారించి తగిన న్యాయం చేయాలని కర్నూలు జిల్లా కొత్తపల్లికి చెందిన పల్లిగి సుధాకర్ విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటా మని మంత్రి హామీ ఇచ్చారు.

















చైతన్యరథం

# 25న ఫ్లడ్ రిలీఫ్!

- బాధితులకు పరిహారం అందించాలని ముఖ్యమంత్రి నిర్ణయం
- ఎన్యూమరేషన్ పూర్తి, సాయం అందచేతపై చంద్రబాబు సమీక్ష



అమరావతి (చైతన్య రథం): భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన ప్రజలకు 25న పరిహారం అందించేందుకు ఎన్డీయే ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. వరదసాయం అందచేతకు ముందు చేయాల్సిన నష్టాల గణనను అధికార యంత్రాంగం వేగవంతంగా పూర్తి చేసిన నేపథ్యంలో.. వచ్చే 25న పరిహారం అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. వరదలు, వర్షాలు, నష్టాల గణన, బాధిత వర్గాలకు పరిహారం చెల్లింపు అంశాలపై సంబంధిత అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం సమీక్ష నిర్వహించారు. ఎన్యూమరేషన్ ప్రక్రియ పూర్తైందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీంతో ఈనెల 25న బాధితులకు పరిహారం అందించాలని సీఎం నిర్ణయించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వరద బాధితులకు అత్యుత్తమ పరిహారాన్ని ప్రకటించడం తెలిసిందే. వరద పరిస్థితి, బాధితుల కష్టాలను పదిరోజుల పాటు క్షేత్రస్థాయిలోనే ఉండి పర్యవేక్షించిన ముఖ్యమంత్రి.. అంతే మానవతా దృక్పథంతో ఇంతవరకూ ఏ ప్రభుత్వం ప్రకటించనంత ప్యాకేజీని ప్రకటించారు. విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాల్లో పూర్తిగా మునిగిన గ్రౌండ్‌ఫ్లోర్ ఇళ్లకు రూ.25వేలు, మొదటి, ఆపైన అంతస్తుల వారికి రూ.10 వేల చొప్పున పరిహారం ప్రకటించడం తెలిసిందే. చనిపోయిన పశువులకు, నష్టపోయిన వ్యాపారులకూ భారీ ఆర్థిక సాయాన్నే అందించనున్నారు. ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన పరిహారం అన్నివర్గాల బాధితులకూ ఒకేసారి చెల్లించనుండటం.. ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం. ఇళ్లు మునిగిన వారితోపాటు, వాహనాలు దెబ్బతిన్న వారికీ, పంటలు దెబ్బతిన్న రైతులకూ పరిహారం డబ్బులు బుధవారం అకౌంట్లలో నేరుగా ప్రభుత్వం జమ చేయనుంది. నష్టపరిహారం విషయంలో తమ పేరు నమోదు కాలేదు అనే ఫిర్యాదు ఎక్కడా రాకూడదని సీఎం అధికారులకు సూచించారు. 10 వేల వాహనాలకుగాను ఇప్పటి వరకు 6 వేల వాహనాలకు బీమా సెటిల్మెంట్ పూర్తైనట్టు అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారు. మిగిలిన వాహనాలకు కూడా బీమా పూర్తయ్యేలా చూడాలని అధికారులను సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు.

# ఏడు కొండలవాడా.. క్షమించు!



- నేటి నుంచి డిప్యూటీ సీఎం పవన్ 11 రోజుల ప్రాయశ్చిత్త దీక్ష
- అనంతరం తిరుమల శ్రీవారి దర్శనం

అమరావతి: కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వరునికి జరిగిన ఘోర అపచారానికి ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టేందుకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సిద్ధమయ్యారు. శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వ్యవహారంపై ఆయన స్పందిస్తూ తిరుమల శ్రీవారికి జరిగిన ఈ ఘోర అపచారానికి సనాతన ధర్మాన్ని నమ్మే ప్రతి ఒక్కరూ ప్రాయశ్చిత్తం చేసుకోవలసిందేనన్నారు. అమృత తుల్యంగా.. పరమ పవిత్రంగా భావించే తిరుమల లడ్డూ ప్రసాదం గత పాలకుల వికృత పోకడల ఫలితంగా అపవిత్రమైంది. జంతు అవశేషాలతో మలినమైంది. విశృంఖల మనస్కులే ఇలాంటి పాపానికి ఒడిగట్టగలరు. లడ్డూ ప్రసాదంలో జంతు అవశేషాలు ఉన్నాయని తెలిసిన క్షణం నా మనసు కలత చెందింది. అపరాధ భావానికి గురైంది. ప్రజా క్షేమాన్ని కాంక్షించి పోరాటంలో ఉన్న నా దృష్టికి ఈ అంశం రాకపోవడం బాధించింది. కలియుగ ప్రత్యక్ష దైవమైన బాలాజీకి జరిగిన ఈ ఘోర అపచారానికి సనాతన ధర్మాన్ని నమ్మే ప్రతి ఒక్కరూ ప్రాయశ్చిత్తం చేసుకోవలసిందే. అందులో భాగంగా నేను 'ప్రాయశ్చిత్త' దీక్ష చేయాలని సంకల్పించాను. ఈ నెల 22న గుంటూరు జిల్లా నంబూరులోని శ్రీదశావతార వేంకటేశ్వర స్వామి ఆలయంలో దీక్ష చేపడతా. 11 రోజులపాటు దీక్ష కొనసాగించిన అనంతరం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుంటా. 'దేవదేవా... నీ పట్ల గత పాలకులు చేసిన పాపాలను ప్రక్షాళన చేసే శక్తిని ఇవ్వమని వేడుకుంటా. భగవంతుడిపై విశ్వాసం, పాప భీతి లేనివారే ఇలాంటి అకృత్యాలకు ఒడిగడతారు. నా బాధేమిటంటే- తిరుమల తిరుపతి దేవస్థానం వ్యవస్థలో భాగమైన బోర్డు సభ్యులు, ఉద్యోగులు సైతం అక్కడి తప్పిదాలను కనిపెట్టలేకపోవడం. కనిపెట్టినా నోరు మెదపకపోవడం. నాటి రాక్షస పాలకులకు భయపడి మిన్నకుండిపోయారా అనిపిస్తోంది. వైకుంఠ ధామంగా భావించే తిరుమల పవిత్రతకు, వేదాచారాలకు, ధార్మిక విధులకు కళంకం తెచ్చే విధంగా పెడపోకడలకు పాల్పడిన గత పాలకుల తీరు హిందూ ధర్మాన్ని పాటించే ప్రతి ఒక్కరినీ బాధించింది. ఇక లడ్డూ ప్రసాదం తయారీలో జంతు అవశేషాలు ఉన్న నెయ్యిని వినియోగించారనే విషయం తీవ్ర క్షోభకు గురి చేసింది. ధర్మాన్ని పునరుద్ధరించుకొనే దిశగా అడుగులు వేసే తరుణం ఆసన్నమైంది. ధర్మో రక్షతి రక్షితః.. అని ఎక్స్ వేదికగా పవన్ పోస్ట్ చేశారు.

# టీటీడీలో అవినీతి, దుర్మార్గాలపై ఉన్నతస్థాయి విచారణ జరిపించాలి

- జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో లడ్డు మాఫియా రాజ్యమేలింది
- కల్తీ లడ్డూలతో దేశ వ్యాప్తంగా భక్తుల ఆగ్రహానికి గురయ్యాడు
- రోజా దర్శనం టికెట్లు అమ్ముకుని ప్రతిరోజూ లక్షలు స్వాహా చేసింది
- కళాధర్ ట్రావెల్స్‌కు 800 టికెట్లు కేటాయించారు.. దాని వెనుక పెద్దిరెడ్డి
- విజయసాయి కుమార్తె అక్రమ కట్టడాన్ని కూల్చకుండా ముద్దుపెట్టుకుంటారా?
- బ్రహ్మోత్సవాలకు ముందే తిరుమల ఆలయ సంప్రోక్షణ జరిపించాలి
- తనపై విచారణ వద్దని వైవీ హైకోర్టును ఆశ్రయించడం సిగ్గుచేటు
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య



మంగళగిరి(చైతన్యరథం): వైసీపీ ఐదేళ్ల పాలనలో టీటీడీని అవినీతిమయంగా మార్చి స్వామి వారి ప్రాశస్త్యానికి గండి కొట్టారని, శ్రీవారి ప్రసాదం కల్తీ చేసి జగన్‌రెడ్డి దేశ వ్యాప్తంగా ఆగ్రహానికి గురయ్యాడని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ధ్వజమెత్తారు. జగన్ హయాంలో టీటీడీలో జరిగిన అవినీతి అక్రమాలు, దుర్మార్గాలపై వెంటనే ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. బ్రహ్మోత్సవాల ప్రారంభానికి ముందే టీటీడీలో జరిగిన అపచారాలపై ఆలయ సంప్రోక్షణ జరిపించాలని కోరారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ దుర్మార్గపు పాలనలో టీటీడీని అవినీతిమయం చేశారు.. టీటీడీ ట్రస్ట్ బోర్డును రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చారని మండిపడ్డారు.

### దర్శనం టికెట్లు అమ్ముకున్నారు...

దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్నట్లుగా టీటీడీని దోచుకున్నారు. టీటీడీ ఆధ్వర్యంలో ప్రతిరోజూ టూరిజం డిపార్ట్‌మెంట్‌కు 1000 దర్శనం టికెట్లు ఇస్తారట? నాడు మంత్రిగా ఉన్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆశీస్సులతో నడిచే కళాధర్ ట్రావెల్స్‌కు అందులో 800 టికెట్లు కేటాయించారట? ఇదంతా పెద్ద మాఫియా.. దీని వెనుక ఉంది పెద్దిరెడ్డే. అసలు ఈ కళాధర్ ట్రావెల్స్‌కు ఈ టెండర్ ఎలా వచ్చింది? నాడు మంత్రి రోజా.. పెద్దిరెడ్డిలు ఆడిన నాటకంలో భాగమే ఇది. ఈ టెండర్ గురించి ఎక్కడా ప్రస్తావించకుండా రోజా, పెద్దిరెడ్డి గోల్ మాల్ చేశారు. 30 బస్సులు నడవాల్సి ఉండగా నేడు కేవలం నాలుగు బస్సులు మాత్రమే నడుస్తున్నాయి. నాలుగు బస్సుల్లో రెండు బస్సులు బెంగళూరు నుంచి, రెండు చెన్నై నుంచి మాత్రమే నడుస్తున్నాయి. ఇదంతా పెద్ద దోపిడీ వ్యవహారం. జగన్ హయాంలో టీటీడీ ఈవోగా ఏరికోరి తెచ్చిపెట్టుకున్న ధర్మారెడ్డికి బుద్ధి, జ్ఞానం లేదు.. స్వామి వారి సేవ వదిలేసి ఇలాంటి పనికిమాలిన వాళ్లకు సేవ చేశాడు.. ఈ పాపం ఊరికేపోదని వర్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.

### రోజా రూ.5 వేల నుంచి రూ.10 వేలకు అమ్ముకుంటున్నారు

నేటికి కూడా రోజాకు టికెట్లు వెళుతున్నాయి.. ఒక్కో టికెట్‌ను రూ.5 వేల నుంచి రూ. 10 వేలకు అమ్ముకుంటున్నారు. బుక్ మై దర్శన్ కింద మరో 75 టికెట్‌లను ఒక్కో టికెట్ రూ.1250కి ఇవ్వాల్సి ఉండగా రూ.5500లకు అమ్ముతూ దండుకుంటున్నారు. ఇది కూడా సమయాన్ని బట్టి రేటు పెంచుతున్నారు. రోజా టీం 20 మంది ఈ పనిపైనే ఉన్నారు. వీళ్ల పని ఒక్కో టికెట్ రేటు పెంచి దోచుకోవడమేనని తెలిపారు. ఈ బస్సులను, బుక్ మై దర్శన్ ను మేనేజ్ చేయడానికి ఉన్న 20 మందికి ఇప్పటికీ టూరిజం డిపార్ట్‌మెంట్ నుండే జీతాలు ఇస్తున్నారు. దీనిపై టూరిజం మంత్రి దృష్టిపెట్టి ఈ దుర్మార్గాన్ని అరికట్టాలి. టూరిజం డిపార్ట్‌మెంట్ బస్సులకు ఇచ్చే వెయ్యిలో మిగిలిన 125 టికెట్లు కూడా రోజా ఖాతాలోకే వెళుతున్నాయట? వీటికి ఎక్కడా లెక్కలేదు. టీటీడీని దొంగల దోపిడీగా జగన్ రెడ్డి మార్చాడు. టీటీడీ పవిత్రతను సర్వనాశనం చేశాడని వర్ల ధ్వజమెత్తారు.

### దొంగల పనిపడతాం

నేడు సీఎం చంద్రబాబు టీటీడీ ప్రక్షాళన మొదలు పెట్టారు. ఆలయాన్ని శుద్ధి చేయాలని ఆదేశించారు. సంప్రోక్షణకు చర్యలు తీసుకున్నారు. ఆపదమొక్కులవాడు కొలువైన టీటీడీ లో అన్యాయానికి పాల్పడిన వారు ఎవరైనా కూడా బతికి బయటపడలేరు. నాస్తికులను, అన్యమతస్తులను, ఇసుక దోపిడీదారులను టీటీడీ చైర్మన్లుగా నియమించి దోపిడీకి పాల్పడ్డారు. ఈ ఫలితం అనుభవించక తప్పదు. విజయసాయిరెడ్డి.. సిగ్గు లేకుండా దుర్మార్గంగా మాట్లాడుతున్నాడు. భీమిలి తీరంలోని ఓ ప్రైవేట్ స్థలంలో అక్రమ నిర్మాణం ఉందని ప్రభుత్వ యంత్రాంగం కోర్టు ఆదేశాల మేరకు పడగొడితే... వైజాక్ ఎంపీ భరత్..నారా లోకేష్‌లు కుమ్మక్కై తన కూతురు కట్టడాన్ని కూల్చారని విషం చిమ్ముతున్నాడు. 60 ఏళ్లు దాటినా బుద్ధి, జ్ఞానం లేకుండా మాట్లాడతారా? విజయవాడలో 59 గుళ్లను పగులకొట్టి, దుర్గమ్మ గుడిలో క్షుద్రపూజలు చేశారని నీచపు ఆరోపణలు చేస్తున్నాడు. రాష్ట్ర ప్రజలు చితక్కొట్టినా సిగ్గులేకుండా మాట్లాడుతారా అని వర్ల ధ్వజమెత్తారు.

### కల్తీ నెయ్యి వాడి సిగ్గులేకుండా మాటలా?

లడ్డూల తయారీలో కల్తీ నెయ్యి వాడారు. దాన్ని చంద్రబాబు ఖండిస్తే విజయసాయిరెడ్డి సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారు. ముందుంది ముసళ్ల పండగ మీకు. పార్లమెంట్ మెంబర్‌గానే విజయసాయి జైలుకుపోతారు. ఇంట్లో దేవుడి సెట్ వేయించుకుని పూజలు చేయించుకోవడమే కాకుండా, స్వామి వారి ప్రసాదాన్ని స్పూన్‌తో తీసుకుని ముక్కు దగ్గర పెట్టుకుని వాసన చూస్తున్నాడంటే జగన్ ఎటువంటి వాడో ప్రజలు అర్థం చేసుకోవాలి. స్వామి వారి ప్రసాదం కల్తీ అవుతుందని జగన్‌రెడ్డికి తెలుసు. వైసీపీ పాలనలో కల్తీ జరగలేదని చెప్పే ధైర్యం జగన్‌రెడ్డికి ఉందా? ఇద్దరి చైర్మన్ల మీద విజిలెన్స్ విచారణ జరుగుతుంటే.. వై.వి.సుబ్బారెడ్డి అడ్డుకోవడానికి ఎందుకు హైకోర్టును ఆశ్రయించారు. జగన్‌రెడ్డి, బొత్సలు విచారణ కావాలని అడుగుతుంటే.. సుబ్బారెడ్డి ఎందుకు విచారణ వద్దని అడ్డుకుంటున్నారు. అసలు దొంగలు బయటపడాలంటే నిష్ణాతులైన అధికారులతో దర్యాప్తు చేయించాలి. ఐదేళ్లుగా ప్రసాదంలో కల్తీ జరిగిందని రమణదీక్షితులు బయటకు వచ్చి చెప్పారు. దమ్ముంటే ఆ వెయ్యి టికెట్లు.. ఆ 30 బస్సులపై ప్రెస్‌మీట్ పెట్టి వైసీపీ నేతలు మాట్లాడగలరా? ఈ టికెట్ల దోపిడీపై కూడా విచారణ జరిపి కుట్రదారులను శిక్షించి, టీటీడీని ప్రక్షాళన చేయాలని ఏడుకొండల వాడి భక్తుల తరపున ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నట్టు వర్ల రామయ్య తెలిపారు.




# జల్ జీవన్‌కూ.. జగన్ ద్రోహం!

పిలిచి పదవినిస్తే.. ఇచ్చిన ప్రజల నెత్తినెక్కి పాతాళానికి తొక్కాడు జగన్. రాష్ట్ర ప్రజలకు గుక్కెడు మంచినీళ్లు ఇవ్వలేకపోయిన జగన్.. ప్రజా సంక్షేమానికి తానే కేరాఫ్ అడ్రెస్ అన్నట్టు ఇప్పటికీ ప్రచారం చేసుకుంటున్నాడు. ఐదేళ్ల పాలనలో అన్ని వ్యవస్థలనూ ఎంత భయానకంగా భ్రష్టుపట్టించాడో.. కొత్త ప్రభుత్వ పాలనలో లెక్కలు తేలుతున్నాయి. అందులో ప్రధానంగా -వైసీపీ నిర్వీర్యం చేసిన కేంద్ర పథకం జల్ జీవన్ మిషన్. దేశ ప్రజలందరికీ సురక్షిత తాగునీరు అందించాలన్న ఉదాత్త ఆశయంతో ఎన్డీయే సర్కారు రూపొందించిన పథకాన్ని.. నిర్లక్ష్యం చేసిన రాష్ట్రాల్లో ఆంధ్రదే అగ్రస్థానం. ఐదేళ్లలో 39.39 లక్షల ఇళ్లకు కొత్త కుళాయి కనెక్షన్లు ఇచ్చేందుకు రూ.4వేల కోట్లకుపైగా నిధులు ఖర్చు చేసినట్టు చెబుతున్న విషయం వెనుక అసలు గుట్టు విప్పేందుకు ఎన్డీయే ప్రభుత్వం సిద్ధమైంది. జగన్ జమానాలో ఏర్పాటు చేసిన కొద్దిపాటి కుళాయిలైనా ఎన్ని అక్కరకు వచ్చాయి.. ఎన్ని వృథాగా పడివున్నాయి అన్న లెక్కలు తేల్చేందుకు ఎన్డీయే సర్కారు ఇప్పటికే పల్స్ సర్వే ప్రారంభించింది. గ్రామ సచివాలయాల్లోని ఇంజినీరింగ్ అసిస్టెంట్లు ఇంటింటికీ వెళ్లి నిర్వహిస్తోన్న సర్వే సారాంశాన్ని క్రోడీకరించేందుకు కొత్త ప్రభుత్వం ఒక యాప్‌నే డిజైన్ చేసింది. అసమర్థ పాలనా విధానాలతో అద్భుతమైన కేంద్ర పథకాన్ని జగన్ నిర్వీర్యం చేసినా.. జల్ జీవన్ మిషన్‌ను సద్వినియోగపర్చుకుని మంచి ఫలితాలు సాధించాలన్న సంకల్పం ఎన్డీయేలో కనిపిస్తోంది. కొద్దిరోజుల క్రితం గ్రామీణ నీటి సరఫరా, జల్‌జీవన్‌పై ముఖ్యమంత్రి నిర్వహించిన సమీక్షలోనూ అదే విషయాన్ని స్పష్టం చేయడం గమనార్హం.

జలజీవన్ మిషన్ పథకం 2019 ఆగస్టులో ప్రారంభమయ్యాక గత ఐదేళ్లలో గ్రామాల్లో 39.39 లక్షల ఇళ్లకు తాగునీటి కుళాయి కనెక్షన్లు ఇచ్చారు. మొత్తం 95.44 లక్షల ఇళ్లకుగానూ 2019 ఆగస్టు 15 నాటికే 30.74 లక్షల ఇళ్లకు తాగునీటి కుళాయి కనెక్షన్లు ఉన్నాయి. అంటే, వీటి మొత్తం 70.14 లక్షలకు (73.49శాతం) చేరింది. అయినా గ్రామీణ ప్రజలకు రక్షిత తాగునీరు ఎందుకు అందట్లేదు? కలుషిత నీటితో ప్రజలు అనారోగ్యానికి ఎందుకు గురవుతున్నారు? ఇవి సమాధానం దొరకని ప్రశ్నలు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ఇప్పటికి మూడుసార్లు జల్ జీవన్ పరిస్థితిని సమీక్షించిన ముఖ్యమంత్రి.. రాష్ట్రంలోని వాస్తవ పరిస్థితిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇంజనీర్ల బుద్ధిలేని పనులపై మండిపడ్డారు.గత ప్రభుత్వంలో జరిగిన పనుల్లో లోపాలు గుర్తించి సరిచేయడానికే ప్రభుత్వం సంకల్పించింది.

**కుళాయిలున్నా.. నీళ్లు లేవు!**

వైసీపీ పాలనలో ప్రజలు ఎదుర్కొన్న చిత్రమైన పరిస్థితి ఇది. గత ఐదేళ్లలో వైసీపీ ఇచ్చిన 39.39 లక్షల కొత్త కుళాయి కనెక్షన్లలో కనీసం సగం కుళాయిల్లో ఇప్పటికీ తాగునీరు అందట్లేదు. చాలాచోట్ల కనెక్షన్లు అలంకారప్రాయం. ప్రజలు యథావిధిగా చెరువులు, కాలువలు, నదులు, చేతి పంపులు, గిరిజన గ్రామాల్లో గెడ్డలపైనే ఆధారపడుతున్నారు. వర్షాకాలంలో కలుషిత నీటితో తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు. జలజీవన్ మిషన్ పథకం అమలులో దేశంలో ముందుండే హరియాణా, గుజరాత్, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్‌లో నీటి లభ్యత ఉన్నచోట, రక్షిత నీటి పథకాల సామర్థ్యం పెంచిన గ్రామాల్లో తాగునీటి కుళాయి కనెక్షన్లు ఇచ్చారు. రాష్ట్రంలో ఇందుకు విరుద్ధంగా, నీటి లభ్యతతో పనిలేకుండా ఎడాపెడా కనెక్షన్లు ఇవ్వడమే వైసీపీ చేసిన ఘోర తప్పిదం. అన్నమయ్య, వైఎస్సార్, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో కనిపించే దృశ్యాలివే. నాలుగు జిల్లాల్లోని గ్రామాల్లో 99 శాతం ఇళ్లకు కనెక్షన్లు ఇచ్చినట్లు గత పాలకులు ప్రచారం చేసుకున్నా.. కనిపించే కుళాయిలో చుక్క నీరు రాదన్నది ప్రజలకు తెలిసిందే.

> కుళాయిలున్నా.. నీళ్లు లేవు! వైసీపీ పాలనలో ప్రజలు ఎదుర్కొన్న చిత్రమైన పరిస్థితి ఇది. గత ఐదేళ్లలో వైసీపీ ఇచ్చిన 39.39 లక్షల కొత్త కుళాయి కనెక్షన్లలో కనీసం సగం కుళాయిల్లో ఇప్పటికీ తాగునీరు అందట్లేదు. చాలాచోట్ల కనెక్షన్లు అలంకారప్రాయం. ప్రజలు యథావిధిగా చెరువులు, కాలువలు, నదులు, చేతి పంపులు, గిరిజన గ్రామాల్లో గెడ్డలపైనే ఆధారపడుతున్నారు. వర్షాకాలంలో కలుషిత నీటితో తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు. జలజీవన్ మిషన్ పథకం అమలులో దేశంలో ముందుండే హరియాణా, గుజరాత్, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్‌లో నీటి లభ్యత ఉన్నచోట, రక్షిత నీటి పథకాల సామర్థ్యం పెంచిన గ్రామాల్లో తాగునీటి కుళాయి కనెక్షన్లు ఇచ్చారు. రాష్ట్రంలో ఇందుకు విరుద్ధంగా, నీటి లభ్యతతో పనిలేకుండా ఎడాపెడా కనెక్షన్లు ఇవ్వడమే వైసీపీ చేసిన ఘోర తప్పిదం. అన్నమయ్య, వైఎస్సార్, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో కనిపించే దృశ్యాలివే.



**నిధులన్నీ అస్మదీయ గుత్తేదారు సంస్థలకే**

జలజీవన్ మిషన్ ద్వారా ప్రజలకు నీళ్లివ్వలేదుగానీ, అస్మదీయ గుత్తేదారులకు భారీగా దోచిపెట్టింది వైసీపీ. కీలకమైన పనులన్నీ మేఘాలాంటి సంస్థలకే అప్పగించి భారీగా దోచిపెట్టారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత కూడా ఇంజినీరింగ్ ఉన్నతాధికారులు రూ.700 కోట్ల వరకు అవే సంస్థలకు దోచిపెట్టారు.

జలజీవన్ మిషన్ పథకానికి కేంద్రం కేటాయించిన నిధుల ఖర్చులోనూ వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యమే ఎక్కువ. కేంద్రం గత ఐదేళ్లలో రాష్ట్రానికి రూ.16,483.02 కోట్లు కేటాయించింది. కేంద్రం 50శాతం నిధులిస్తే... రాష్ట్రప్రభుత్వ వాటాగా మరో 50శాతం కేటాయించాలి. మ్యాచింగ్ గ్రాంట్ సమకూర్చుకోలేకపోయిన జగన్.. పేదల దప్పిక తీర్చలేకపోయాడు.

వైసీపీ ప్రభుత్వం సకాలంలో మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడంతో 5 జిల్లాల్లో మాత్రమే కొంతమేరకు పథకం అమలైంది. జల్ జీవన్ మిషన్ పథకం అమలో జగన్మోహన్‌రెడ్డి ఏపీని 30స్థానానికి దిగజార్చాడు. దేశంలో ఈ పథకాన్ని అమలు చేసిన గోవా, తెలంగాణ, అండమాన్ నికోబార్, పాండిచ్చేరి, దాద్రానగర్ హవేలీ, హర్యానా రాష్ట్రాలు 100శాతం నిధులను వినియోగించుకుని దేశంలో ప్రథమ స్థానంలో నిలిచాయి. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన ఎన్డీయే కూటమి ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ పథకాన్ని మళ్లీ గాడిలో పెట్టే పనిలో పడింది. 95లక్షల మంచినీటి కుళాయి కనెక్షన్ల లక్ష్యాన్నికి ఇంకా 28 లక్షల కుళాయి కనెక్షన్లు మిగిలి ఉండగా, రానున్న మూడేళ్లలో ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా సురక్షిత నీటిని అందించాలన్న లక్ష్యంతో కూటమి సర్కారు అడుగులేస్తోంది.

జల్‌జీవన్‌ను నీరుగార్చిన వైసీపీ..

వైసీపీ అలసత్వం, మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడం కారణంగా జల్‌జీవన్ మిషన్‌ను ముందుకు తీసుకెళ్లలేకపోయారు. 2023-24లో 6లక్షల గృహాలకు నీటి కుళాయి కనెక్షన్లు అందించేందుకు ప్రణాళిక చేసుకుని, ఆ దిశగా అడుగులు మాత్రం వేయడంలేదని కేంద్రం తన నివేదికలో వెల్లడించింది. కుళాయి కనెక్షన్ల ఆలస్యంపై స్వయంగా కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. జల్ జీవన్ మిషన్ రాష్ట్ర వాటాగా ఇవ్వాల్సిన రూ.12 వేల కోట్లకుగాను రూ.2,254 కోట్లకు మాత్రమే మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చింది. కేంద్ర జల్ జీవన్ మిషన్ కింద రాష్ట్రానికి విడుదల చేసిన రూ.27,248 కోట్లగాను నాటి వైసీపీ ప్రభుత్వం కేవలంరూ.4,235 కోట్లు మాత్రమే ఖర్చు చేసి జల్ జీవన్ మిషన్ పథకాన్ని నీరుగార్చింది. కేంద్ర సహకారంతో జల్ జీవన్ మిషన్ పథకాన్ని రాష్ట్రానికి తెచ్చుకోవడానికి గట్టి ప్రయత్నంలో ఉన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు.

**వైసీపీ.. అవినీతి మిషన్!**

జల్ జీవన్ మిషన్‌ను వైసీపీ సర్కారు భారీ అవినీతి మిషన్‌గా మార్చుకుంది. జల్ జీవన్ మిషన్ కింద ఖర్చు చేసిన నిధులు కాగితాలపై చూపించి వైసీపీ ప్రభుత్వం బిల్లులు చేసుకుంది. గతంలో కేంద్ర ప్రభుత్వ పథకం జాతీయ గ్రామీణ తాగునీటి పథకం కింద చేపట్టిన సుమారు రూ.1,000 కోట్ల పనులను.....జల్‌జీవన్ మిషన్ పనుల కింద చూపించి నొక్కేశారు. కుళాయి కనెక్షన్లకు వాడే పైపుల్లోనూ అవినీతికి పాల్పడిన నీచ చరిత్ర జగన్‌ది.

వైసీపీ నిర్వాకంతో పెరిగిన కిడ్నీ బాధితులు

రాష్ట్రంలోని 18,650 గ్రామాల్లో కేవలం 7,131 గ్రామాల్లో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం జల్ జీవన్ పథకం అమలకు ఆమోదం తెలిపింది. దీని ద్వారా 11,519 గ్రామాలు జల్ జీవన్ మిషన్ పథకానికి దూరమయ్యాయి. నీటి నాణ్యతను పరిశీలించేందుకు రాష్ట్రంలో 9 ప్రయోగశాలలనూ నిర్వీర్యం చేశారు. దీంతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లోని ప్రజలు నీటి కొరత, కలుషిత నీటితో అనారోగ్యం పాలైయ్యారు. ఉమ్మడి కృష్ణాజిల్లోని తిరువూరు నియోజకవర్గం, ఏ కొండూరు ప్రాంతంలోని గిరిజన తండాల్లో కలుషిత నీరు తాగి కిడ్నీ సంబంధిత వ్యాధులకు గురై గిరిజనులు చనిపోవడానికి కారణం వైసీపీనే. నెలకు కనీసం 5-10మంది కిడ్నీ సంబంధిత వ్యాధులతో చనిపోతున్నారు.ప్రకాశంజిల్లా కనిగిరి, శ్రీకాకుళం జిల్లా ఉద్దానంను మించి నేడు ఏ కొండూరులో కిడ్నీ సమస్యలు విలయతాండవం చేస్తున్నాయి. ప్రభుత్వం పట్టించుకోవాలని కోరుతూ నిరసనలు చేసిన వారిపై అక్రమ కేసులు బనాయించి గత ప్రభుత్వం వేధించింది. జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో మోసం తప్ప ఏమీ లేదని ప్రజలు నిర్ధారించారు. మరోసారి మోసం చేసి ప్రజల కళ్లు కప్పాలని చూస్తున్న జగన్మోసపురెడ్డిని రానున్న కాలంలో ఎమ్మెల్యే పదవికి కూడా దూరం చేసి రాష్ట్రాన్ని, ప్రజాస్వామ్యాన్ని, భావితరాల భవిష్యత్తును కాపాడుకోవాల్సిన అవసరం ఉంది.

**- మంగినపల్లి ఎలీషా బాబు, పొలిటికల్ అనలిస్ట్**

# అన్య మతస్తులు జగన్, భూమన, వైవీ...

- టీటీడీ పవిత్రతను మంటగలిపారు
- శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేశారు
- హిందూ మతాన్ని తుదముట్టించడానికి కుట్రలు
- తప్పు జరగలేదని వైవీ ప్రమాణం చేసి చెప్పగలడా?
- కమీషన్ల కోసమే అటువంటి కక్కుర్తి పనికి పాల్పడ్డారు
- అక్రమాలకు పాల్పడిన వారు ఎంతటివారైనా శిక్ష తప్పదు
- టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేమూరి ఆనంద సూర్య



మంగళగిరి(చైతన్యరథం): అన్యమతస్తులైన జగన్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, వై.వి.సుబ్బారెడ్డి లు టీటీడీ పవిత్రతను మంటగలిపారని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేమూరి ఆనంద సూర్య మండిపడ్డారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కమీషన్ల కోసం శ్రీవారి లడ్డును అపవిత్రం చేశారని ధ్వజమెత్తారు. భక్తులు ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా వైసీపీ నేతలు నాడు పట్టించుకోలేదని.. నేడు ఆవు నెయ్యి సరఫ రాపై ఆడిట్ చేయడంతో అసలు నిజం బయటపడిందని తెలిపారు. గొడ్డు మాంసం నుంచి వచ్చే కొవ్వు పదార్థాల ఆయిల్‌ను లడ్డూలో వాడటం చాలా దారుణమన్నారు. ఇంత పాపాని కి ఒడిగట్టిన దోషులు ఎంతటివారైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పవిత్రమైన తిరుమల లడ్డూకు చాలా ప్రత్యేకత ఉంది. శ్రీవారి కోసం ఆయన తల్లి వకుళామాత ప్రత్యే కంగా ఆవు నెయ్యితో ఆ లడ్డూను అప్పుడు తయారు చేశారు. అది శ్రీవారు ఆరగించాక భక్తులు పరమ పవిత్రమైన ప్రసాదంగా స్వీకరించేవారు. కానీ నేడు అన్య మతస్తులు జగన్ రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, వై.వి.సుబ్బారెడ్డి టీటీడీ పవిత్రను మంటగలిపారు. ల్యాబ్ రిపోర్ట్ పక్కన పెట్టి వారు అనుకున్న వాళ్లకు నామినేటెడ్ పద్ధతిలో కాంట్రాక్టు ఇచ్చి కల్తీ నెయ్యి తెప్పిం చారు. కర్నాటక నుంచి వస్తున్న నందిని నెయ్యిని తుంగలో తొక్కి కమీషన్ల కోసం వారు అనుకున్న కంపెనీలకు నెయ్యి కాంట్రాక్టులు ఇచ్చి దారుణానికి పాల్పడ్డారు. జగన్ ల్యాబ్ టెస్ట్ చేసిన తరువాతే నెయ్యిని వాడామని అబద్ధాలు చెబుతున్నాడు. అసలు టీటీడీలో ల్యాబ్ అనేదే లేదని ఈవో శ్యామలరావు చెబుతున్నారు. వైసీపీ నేతలు చెప్పిన అబద్ధాలను నిజమని చెప్పడానికి జగన్‌రెడ్డి, ఆయన టీమ్ కంకణం కట్టుకుని ప్రచారం చేస్తున్నారు. వై.వి. సుబ్బారెడ్డికి ఏ దేవుడి మీద నమ్మకం లేదు. కానీ దేవుడి మీద ప్రమాణం చేస్తానని బొంకు తున్నాడని వ్యాఖ్యానించారు.

## ఆ గ్రంథం మీద ప్రమాణం చేస్తావా?

నడిచి వచ్చే భక్తులను గంటల తరబడి కూర్చోబెట్టి ఇబ్బందిపెట్టిన సుబ్బారెడ్డికి భక్తి ఎక్కడ ఉంది. తిరుమల తిరుపతి లడ్డూ పవిత్రతను కాపాడకుండా మార్కెట్‌లో స్వీట్ షాపు వేలం వేసినట్లు వేలం వేసిన మీరు భక్తి గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది. గదుల అద్దె పెంచడం, టీటీడీ ఆర్టీసీ బస్సులపై అన్యమతస్తుల దేవుడి బొమ్మలు పెట్టడమేనా టీడీపీ పవిత్రతను కాపాడటం అంటే.. మళ్లీ దేవుడి మీద ప్రమాణం చేస్తాడట? సుబ్బారెడ్డి చైర్మన్‌గా ఉన్నప్పుడు కూడా తన భార్య ఏ గ్రంథం చేతిలో పట్టుకుని తిరిగిందో ప్రజలం దరికీ తెలుసు. తాను అన్యమతస్తుడనడానికి అదే నిదర్శం. సుబ్బారెడ్డి ఆ గ్రంథం మీద ప్రమాణం చేసి తాను చెప్పేవన్నీ నిజమని చెప్పగలడా అని ప్రశ్నించారు. బొంకువాది సుబ్బారెడ్డికి టీటీడీ ఆస్తులు, టీటీడీ భూములను అమ్ముకోవడమే తెలుసు. కానీ టీటీడీ పవిత్రతను కాపాడటం తెలియదు.

## ఆ కుట్ర వెనుక ముగ్గురి పాత్ర ఉంది

అన్యమతస్తులతో టీటీడీని నడవడం, రామతీర్థంలో శ్రీరాముడి తల నరికేయడం, దుర్గ గుడిలో వెండి సింహాల విగ్రహాలు చోరీ చేయడం, అంతర్వేదిలో లక్ష్మీనరసింహస్వామి రథం తగులబెట్టడం వెనుక వైసీపీ నేతల కుట్రే ఉంది. ఈ కుట్రతోనే జగన్ రెడ్డి హిందూ మతాన్ని తుదముట్టించడానికి చూశాడు. కల్తీ నెయ్యి వెనుక వై.వి.సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి, వై.వి.ధర్మారెడ్డిల పాత్ర ఉంది. గుజరాత్‌లో ఉన్న ఎన్‌డీడీబీ ల్యాబ్‌లో టెస్ట్ చేయిస్తే ఈ బాగో తం బయటపడింది. వాస్తవాలు బయటపెట్టిన రమణ దీక్షితులపై కేసులు పెట్టారు. నెయ్యి నాణ్యతను పరీక్షించేందుకు ఎన్‌డీడీబీ సహకారంతో నేడు కోటి రూపాయలతో ల్యాబ్ ఏర్పాటు చర్యలు తీసుకున్నాం. అప్పటివరకు శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపడం జరుగుతుంది. ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్స్ అథారిటీ దీనికి ముందుకు వచ్చింది. నాడు వైసీపీ నేతలు నెయ్యి న్యాణత పరిశీలనకు అన్యమతస్తులను పంపించారు. లడ్డూలో నాణ్యత లేదని పెద్దఎత్తున ఫిర్యాదులు వచ్చినా పట్టించుకోలేదు.

## తప్పుడు పనులు చేసి కప్పిపుచ్చుకుంటున్నారా?

నేడు చంద్రబాబు 25 మందితో ప్రత్యేక ప్యానల్ ఏర్పాటు చేశారు. సెంట్రల్ ఫుడ్ టెక్నాలజీ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ వారితో మైసూర్‌లో ప్రత్యేక శిక్షణ ఇప్పించి వారిని సెన్సరీ ప్యానల్‌లో నియమించారు. నేతి సరఫరా చేసే డెయిరీల తనిఖీని గతంలో వైసీపీ నేతలు విస్మరించారు. మేము తనిఖీ చేసి ఆడిట్ చేస్తున్నాం. అప్పుడే అసలు నిజం బయటకు వచ్చింది. కొవ్వు పదార్థాలతో లడ్డూ తయారు చేయించి పంచిన మీకు... అసలు మాట్లాడ టానికి విలువ ఉందా అని ప్రశ్నించారు. సింహాచలం అప్పన్న గుడి చైర్మన్ పదవి కూడా అన్యమతస్తులకు కట్టబెట్టింది మీరు కాదా? కోర్టు తప్పుబడితే వెనక్కి తగ్గటం నిజం కాదా? ఇటువంటి తప్పుడు పనులు చేస్తూ ఇంకా సిగ్గులేకుండా మాట్లాడుతారా? అని ధ్వజమెత్తా రు. బొంకు రాజకీయం చేస్తున్న మీరు.. మీడియా ముందుకు వచ్చి మాట్లాడటం సిగ్గుచేటని మండిపడ్డారు. రాబోయే రోజుల్లో మీపై కఠిన చర్యలు తీసుకోవడం ఖాయమని, మీరు ప్రజలకు సమాధానం చెప్పాల్సిందేనని హితవుపలికారు.




ముఖ్యమంత్రి సహాయనిధికి భారత్ బయోటెక్ ఎండీ ఎల్లా సుచిత్ర, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాయి ప్రసాద్ రూ.1 కోటి, నందమూరి మోహన్ కృష్ణ, ఆయన కుమార్తె మోహన రూప రూ.25 లక్షల విరాళం ఇచ్చారు. ఉండవల్లి నివాసంలో సీఎం చంద్రబాబు నాయుడుని శనివారం కలిసి చెక్కులు అందించారు. వీరికి సీఎం కృతజ్ఞతలు తెలిపి అభినందించారు.



# గుంటనక్క విజయసాయి బహిరంగ చర్చకు సిద్ధమా?



- శాంతి నివాసంలో కూర్చుని మొరగటం కాదు
- కల్తీ లడ్డూల విషయం డైవర్ట్ చేసేందుకే తప్పుడు పోస్టులు
- జగన్‌రెడ్డి, నువ్వు, మీ నేతలకు త్వరలోనే జైలు గతి ఖాయం
- విష ప్రచారంపై టీడీపీ నేత బుద్దా వెంకన్న కౌంటర్

విజయవాడ(చైతన్యరథం): చంద్రబాబు, లోకేష్‌లపై విజయసాయిరెడ్డి అనే గుంట నక్క ట్విట్టర్ ద్వారా మొరుగు తున్నాడు.. తిరుమల లడ్డూ ప్రసాదం వివా దం నుంచి డైవర్ట్ చేసేందుకు పోస్టులు పెడుతున్నాడని టీడీపీ నేత బుద్దా వెంకన్న ధ్వజమెత్తారు. వైఎస్ సీఎం కాకముందు నుంచి కూడా ఆయనతో నడిచిన నేతలు ఇప్పుడు జగన్ వైఖరి నచ్చక, నియం తృత్వ పోకడలు భరించలేక వైసీపీని వీడుతున్నార న్నారు. నువ్వు ట్విట్టర్‌లో ఇంగ్లీష్, హిందీ లో ఎందుకు పోస్టులు పెడుతున్నావో అందరికీ తెలుసునని వ్యాఖ్యానించారు. తప్పుడు లెక్కలు రాసినందుకు 16 నెలలు జైలులో ఉన్న నువ్వు.. నీతులు చెబుతావా? అని ప్రశ్నిం చారు. శాంతి నివాసంలో కూర్చుని ట్విట్టర్లో ఏదో వాగడం కాదు.. నీకు దమ్ము, ధైర్యం ఉంటే బయటకు వచ్చి బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. వరదల వల్ల విజయవాడలో అనేక ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. 20 రోజుల్లో మొత్తం విజయ వాడలో ముంపు నుంచి కాపాడి ప్రజలకు అండగా నిలిచిన వ్యక్తి చంద్రబాబు అని ప్రశం సించారు. ప్రతిఒక్కరూ విపత్తుకు స్పందించి 350 కోట్లకు పైగా సీఎం రిలీఫ్ ఫండ్‌కు విరాళాలు ఇచ్చారు. చంద్రబాబుపై ఉన్న నమ్మకంతో పారిశ్రామిక వేత్తలు ముందుకు వచ్చా రు. జగన్ అధికారంలో ఉంటే నమ్మి ఎవరైనా ఫండ్ ఇచ్చే వాళ్లా.. మీరు దొంగలు కూడా కాదు..గజదొంగలు అని ధ్వజమెత్తారు. విజయసాయిరెడ్డితో పాటు, అవినాష్, కొడాలి నాని, పేర్ని నాని వంటి వాటిని వేరే పార్టీలో ఎవరూ చేర్చుకోరు. నారా లోకేష్ పాదయాత్ర చేసే ముందు, ఆ తర్వాత టీడీపీకి ఎంత గ్రాఫ్ పెరిగిందో తెలుసుకో.. టీడీపీలో చంద్ర బాబు తర్వాత లోకేష్ నాయకత్వంలో పనిచేసేందుకు క్యాడర్ సిద్ధంగా ఉంది. లోకేష్‌పై సీనియ ర్లు గుర్రుగా ఉన్నారని పెట్టడానికి నీకు సిగ్గూ శరం ఉందా? ఎవరైనా ప్రశ్నలు అడిగితే.. జవాబు చెప్పలేని నువ్వు.. వారిపై విమర్శలు చేస్తావా? నీ శాంతి నివాసం గురించి చెప్పే దమ్ము నీకు ఉందా? అని ప్రశ్నించారు. జగన్, విజయ సాయిరెడ్డి, మరి కొంతమంది వైసీపీ నేతలు త్వరలోనే జైలుకు వెళ్లడం ఖాయమని స్పష్టం చేశారు. లోకేష్‌పై ట్వీట్లు పెడుతున్న నీవు తిరుమల లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేస్తే ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. విజయసాయిరెడ్డి అనే గుంట నక్కకు అసలు లోకేష్‌పై మాట్లాడే కనీస అర్హత లేదని హితవుపలికారు.

## జగన్‌ను ఛీకొట్టి పోతున్నా సిగ్గు రాదా?

అవినీతికి ఆమడ దూరంలో ఉండే వ్యక్తి లోకేష్.. ఎక్కడైనా అవినీతి చేసి దోచుకునే వ్యక్తి జగన్. తిరుమల లడ్డూను అపవిత్రం చేసిన ఘటనపై విచారణ జరుగుతుంది.. చర్య లు ఉంటాయి. ఇప్పుడు ప్రజలు ఆ 11 స్థానాలు కూడా ఇవ్వకుండా ఉండాల్సిందని భావిస్తు న్నారు. టీడీపీ విజయంలో చంద్రబాబుతో పాటు, లోకేష్ కష్టం కూడా ఉందని ఘంటా పథంగా చెబుతున్నాం. లోకేష్‌పై సీనియర్లు గుర్రుగా ఉన్నారని ఎవరైనా నీకు వచ్చి చెప్పా రా? సామినేని ఉదయ భాను, బాలినేని శ్రీనివాసరెడ్డి వైఎస్‌తో కలిసి నడిచినప్పుడు విజయసాయిరెడ్డి ఎక్కడ ఉన్నాడు? అటువంటి సీనియర్లు జగన్‌ను ఛీకొట్టి బయటకు వెళ్లిపోతున్నా మీకు సిగ్గు రావడం లేదని హితవు పలికారు. 11 మంది ఎమ్మెల్యేల్లో 10 మంది టీడీపీ వైపు చూస్తున్నారు. గౌరవం ఇవ్వని చోట ఆత్మాభిమానం ఉన్న వారు ఎవరైనా ఉంటారా? ట్వీట్లు కాదు.. దమ్ముంటే ప్రజాక్షేత్రంలోకి బహిరంగ చర్చకు రావాలని విజయ సాయికి సవాల్ విసిరారు. త్వరలోనే జైలులో మళ్లీ చిప్పకూడు తినడానికి సిద్ధంగా ఉండండి. ఇంకోసారి కుంట నక్క వేషాలు వేస్తే నీకు తగిన విధంగా బుద్ధిచెబుతామని హెచ్చరించారు.

# బందరు భవిష్యత్తుకు నాదీ భరోసా

- నిధులివ్వకుండా అభివృద్ధిని దెబ్బతీసిన గత పాలకులు
- గ్రామ గ్రామానా అభివృద్ధి.. గడపగడపనా సంక్షేమం అందిస్తాం
- ఏడాదిలో బందరు పోర్టును పూర్తి చేస్తాం
- బీపీఎల్ రిఫైనరీతో బందరు చరిత్రను తిరగరాస్తా
- ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం(చైతన్యరథం): గ్రామ గ్రామానా స్పష్టమైన అభివృద్ధి కార్యక్రమాలు, గడపగడపనా మెరుగైన సంక్షేమ పథకాలు అందించి మచిలీపట్నం నియోజకవర్గాన్ని అభివృద్ధికి రోల్‌మోడల్‌గా తీర్చి దిద్దుతానని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నం పరిధిలోని 50,24వ డివిజన్ల పరిధిలో శనివారం నిర్వహించిన 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి కొల్లు మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో ఇళ్ల నిర్మాణాల పేరుతో పేదల్ని దోచుకున్నారన్నారు. తాగునీరు, విద్యుత్ కనెక్షన్, మురుగు కాల్వలు కూడా లేకుండా పేదల్ని దగా చేశారు. మరోవైపు ఇల్లు మంజూరు చేయాలంటే లంచాలు డిమాండ్ చేసి పేదల్ని రోడ్డున పడేశారు. గత ఐదేళ్ల పాలనలో ప్రజలు రోడ్డెక్కాలన్నా భయమే, ప్రశ్నించాలన్నా భయమే అన్నట్లు సాగింది. వారి భయాలను, సమస్యల్ని నివృత్తి చేస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ఐదేళ్లుగా రాష్ట్రానికి ఆదాయం లేదు. పెట్టుబడులు లేవు. ఉన్న పరిశ్రమల్ని తరిమేసి పైశాచిక ఆనందం పొందారు. అలాంటి సమస్యల నుండి రాష్ట్రాన్ని బయటకు తీసుకొచ్చి అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నాం. మంచి ప్రభుత్వం రావాలని ప్రజలంతా కోరుకున్నారు. 94శాతం సీట్లతో ప్రజలే ఈ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారు. వంద రోజుల్లో చేసిన మంచిని ప్రజలకు తెలియజేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టాం. త్వరలోనే దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లను అందిస్తాం. గతంలో దీపం పథకం కింద గ్యాస్ కనెక్షన్లు అందించిన ఘనత చంద్రబాబుదే. ఇప్పుడు మళ్లీ దీపం పథకం కింద దీపావళి నుండి.. ప్రతి ఇంటికీ ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందించబోతున్నామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.

**ప్రతి హామీని అమలు చేసి తీరుతాం**

చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ల పెంపు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, మెగా డీఎస్సీ నోటిఫికేషన్, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, స్కిల్ సెన్సస్ ఫైళ్లపై సంతకాలు పెట్టారు. ఆ మేరకు జులై నుండే పెంచిన పెన్షన్ మొత్తాన్ని అందించాం. ఇప్పటికే వందకు పైగా అన్న క్యాంటీన్లు తెరిచి పేదల ఆకలి తీరుస్తున్నాం. 16,700 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చాం. స్కిల్ సెన్సస్‌కు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి కొల్లు చెప్పారు.

**జగన్ ఐదేళ్ల పాలనలో అభివృద్ధి నిర్వీర్యం**

జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో గ్రామాల అభివృద్ధిని, రైతుల అభ్యున్నతిని గాలికి వదిలేశారు. పంచాయతీలకు నిధులివ్వకపోగా.. కేంద్రం ఇచ్చిన నిధుల్ని సైతం బొక్కేశారు. మేం అధికారంలోకి రాగానే కేంద్రం నుండి పంచాయతీలకు నిధులు మంజూరు చేశాం. రైతులకు రూ.1640 కోట్లు మంజూరు చేశాం. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధికి నిధులిచ్చాం. మచిలీపట్నం కార్పొరేషన్‌లో రోడ్ల నిర్మాణానికి రూ.5 కోట్లు మంజూరయ్యాయి. గతంలో ప్రభుత్వం నుండి నిధులు తెచ్చుకోవడం చేతకాని వ్యక్తుల కారణంగా గ్రామాల్లో అభివృద్ధి నిర్వీర్యమైంది. గతంలో కంటే ఎక్కువ కష్టపడతా, ఎక్కువ నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి మార్గంలో నడిపిస్తానని మంత్రి కొల్లు అన్నారు.

**ఏడాదిన్నరలో బందరు పోర్టు పూర్తి**

మరో ఏడాదిన్నరలో బందరు పోర్టును పూర్తి చేసి చూపిస్తాం. దాదాపు రూ.60వేల కోట్ల పెట్టుబడితో భారత్ పెట్రోలియం రిఫైనరీ వస్తోంది. తద్వారా ఇక్కడే ఉద్యోగాలు కల్పించి తీరుతాం. ప్రతి ఇంట్లో ఒక వ్యాపారవేత్త ఉండేలా చర్యలు తీసుకునే బాధ్యత నాది. మన యువతలో నైపుణ్యాలు పెంచడమే లక్ష్యంగా స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం. గతంలో నిలిపివేసిన టిడ్కో ఇళ్లను పూర్తి చేసి పేదలకు అందిస్తాం. అదే సమయంలో గ్రామీణ ప్రాంతాల్లోని ఇళ్ల స్థలాల విషయంలో నెలకొన్న న్యాయపరమైన చిక్కుల్ని కూడా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం. డివిజన్ల వారీగా సమస్యలు పరిష్కరిస్తాం. కొత్త పెన్షన్లను కూడా మంజూరు చేస్తాం. దివ్యాంగుల పెన్షన్ రూ.6000 చేశాం, మంచానికే పరిమితమైన వారికి ఏకంగా రూ.15 వేలు అందిస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర చెప్పారు.

**వెంకన్న ప్రసాదాన్నీ అపవిత్రం చేశారు**

మనిషనే వాడు ఎవడైనా తిరుమల ప్రసాదంలో పందికొవ్వు, గొడ్డు కొవ్వును కలుపుతారా? ఇలాంటి దుర్మార్గుడిని ఏం చేయాలో మీరంతా ఆలోచించాలి. దేవాలయం మొత్తం సంప్రోక్షణ చేస్తున్నారు. వెంకటేశ్వర స్వామి అంటే మతాలకు అతీతమైన వారు. ఆ స్వామి విషయంలో తిక్కతిక్క వేషాలేస్తే తీవ్రమైన పరిణామాలుంటాయని గుర్తుంచుకోవాలి. తిరుపతి లడ్డూ విషయంలో కూడా కక్కుర్తి పడ్డ జగన్ రెడ్డిని ఏం చేయాలో ప్రజలే ఆలోచించాలి. స్వచ్ఛమైన నెయ్యి వాడాల్సిన చోట.. విజిటబుల్ ఆయిల్, గొడ్డు కొవ్వు, పంది కొవ్వులతో కల్తీచేసిన నెయ్యి వినియోగించడం జగన్ రెడ్డి దుర్మార్గాలకు పరాకాష్ట అని మంత్రి కొల్లు మండిపడ్డారు.

# వైసీపీ ఐదేళ్ల పాలనలో టీటీడీ అపవిత్రం

**- శ్రీవారి ప్రసాదం కల్తీపై సీబీఐ విచారణ కోరే ధైర్యం ఉందా?**

**- తప్పులు చేసి బుకాయించటం జగన్ బ్యాచ్‌కు అలవాటే**

**- మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి ధ్వజం**



అమరావతి (చైతన్యరథం): గత ఐదేళ్లలో టీటీడీని అపవిత్రం చేసింది జగన్ రెడ్డి కాదా అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ప్రశ్నించారు. కోట్లాదిమంది భక్తులు అమృతంలా భావించే శ్రీవారి ప్రసాదాన్ని కల్తీ చేసి భక్తుల మనోభావాలు దెబ్బతీశారని ఒక ప్రకటనలో మంత్రి డోలా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పాపం ఊరికే పోదు.. లడ్డుకు వాడే నెయ్యిలో జంతువుల కొవ్వు ఉన్నట్లు ఎన్డీడీబీ కాఫ్ నివేదిక చెప్పింది. నెయ్యి స్వచ్ఛతకు సంబంధించి ఎస్ - విలువ 95.68 నుంచి 104.32 ఉండాలి కానీ అతి తక్కువగా 20.32 ఉంది. దీనికి వైసీపీ నేతలు సమాధానం చెబుతారు? గుమ్మడికాయ దొంగల్లా జగన్, వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి ఎందుకు భుజాలు తడుముకుంటున్నారు? తప్పులు చేయడం, తరువాత బుకాయించడం వైసీపీ నేతలకు అలవాటే. శ్రీవారి ప్రసాదం కల్తీ ఘటనపై సీబీఐ విచారణ కోరే ధైర్యం వైసీపీకి ఉందా? ఆరోపణలు చేయడం అసత్యాలు, అబద్ధాలతో ఎదుటివారిపై బురద చల్లడం వైసీపీ నైజం. గతంలో శ్రీవారి పింక్ డైమండ్ చంద్రబాబు నాయుడు ఇంట్లో ఉందంటూ వైసీపీ నేతలు ఆరోపించారు. గత ఐదేళ్లు ఆ పింక్ డైమండ్‌ని ఎందుకు కనిపెట్టలేకపోయారు? తరువాత అసలు పింక్ డైమండే లేదని ఒప్పుకున్నారు. చంద్రబాబు నాయుడు రూ.5 లక్షల కోట్ల అవినీతి చేశాడని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పుస్తకాలేసి వైసీపీ నేతలు ఊరూరా పంచారు. మీరు అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఐదు రూపాయల అవినీతిని కూడా ఎందుకు నిరూపించలేకపోయారు? వైసీపీ నేతలు చంద్రబాబు నాయుడిపై విమర్శలు చేయడం మాని శ్రీవారి ప్రసాదం కల్తీపై వెంకటేశ్వర స్వామి భక్తులకు సమాధానం చెప్పాలని మంత్రి డోలా డిమాండ్ చేశారు.

# వంద రోజుల్లో అభివృద్ధి పథంలో రాష్ట్రం





**- ప్రజలు మెచ్చిన కూటమి ప్రభుత్వం**

**- కమీషన్ల కోసమే తిరుమల లడ్డూ నాణ్యతలో వైసీపీ నేతల రాజీ**

**- 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో మంత్రి సవిత**

పెనుకొండ(చైతన్యరథం): వంద రోజుల పాలనలో ఇటు రాష్ట్రాన్ని, అటు పెనుకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని మంత్రి ఎస్ సవిత అన్నారు శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి మండలంలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో మంత్ర సవిత పాల్గొన్నారు. ఇందులో భాగంగా గుడిపల్లి గ్రామంలో 20 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణానికి, సోమందేపల్లిలో 32 లక్షల రూపాయలతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి, గుడ్డం నాగేపల్లి నుండి సబ్‌స్టేషన్ వరకు 1 కోటి 20 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు నిర్మాణానికి మంత్రి సవిత భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ 100 రోజుల్లో పెనుకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమల్లో భాగంగా అభివృద్ధి పనులకు భూమి పూజ చేశామన్నారు.

ఆర్థికంగా ఎన్నో సవాళ్లు, ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రజలందరికీ ప్రభుత్వ పథకాల లబ్ధిని చేకూర్చడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఇది ప్రజల ప్రభుత్వమని, ప్రజలందరికీ న్యాయం చేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు వందరోజుల పండుగను ప్రజల మధ్య జరుపుకుంటున్నామన్నారు. ఇది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమన్నారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తోందన్నారు. పెంచిన పెన్షన్ మొత్తాన్ని బకాయిలతో కలిపి మొదటి నెల ప్రతి ఇంటికి వెళ్లి 7వేల రూపాయల పెన్షన్‌ను అందజేశామన్నారు.నిరుద్యోగ యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మెగా డీఎస్సీ ద్వారా 16,437 టీచర్ పోస్టులను భర్తీ చేస్తున్నామన్నారు. పేద ప్రజల కడుపు నింపడానికి అన్న క్యాంటీన్లను పునరుద్ధరించామన్నారు. పట్టాదారు పాసుపుస్తకాలు, సర్వే రాళ్లపై గత ప్రభుత్వ నాయకుల ఫోటోలను తొలగించి ప్రజల ఆస్తుల భద్రతకు భరోసా కల్పిస్తూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామని మంత్రి సవితమ్మ వివరించారు.

**కమీషన్ల కోసమే లడ్డూ నాణ్యతలో రాజీ**

తిరుమల శ్రీవారి లడ్డూలో జంతువుల కొవ్వు ఉపయోగించి, భక్తుల మనోభావాలు దెబ్బతీశారు. పరమ పవిత్రమైన తిరుమలలో ఇంతటి ఘోర అపచారానికి పాల్పడిన నీచులపై కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రజల మనోభావాలతో ఎవరూ చెలగాటం ఆడవద్దు. వైసీపీ ప్రభుత్వం ప్రజల మనోభావాలు గౌరవించకుండా ఆలయ పవిత్రత దెబ్బతీశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక టీటీడీలో ప్రక్షాళన ప్రారంభించామని మంత్రి సవితమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





చైతన్యరథం

# పర్యాటక ప్రాంతంగా కాకినాడ బీచ్ అభివృద్ధి

**- జనవరిలో బీచ్ ఫెస్టివల్ నిర్వహణకు సన్నాహాలు**

**- త్వరలోనే అందుబాటులోకి కాకినాడ బీచ్‌ఫ్రంట్ పార్క్**

**- మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి**



కాకినాడ (చైతన్యరథం): కాకినాడ బీచ్‌ఫ్రంట్ పార్క్‌ని అభివృద్ధి చేసి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. శనివారం కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, ఆర్‌డి స్వామి నాయుడుతో కలిసి మంత్రి కందుల దుర్గేష్ కాకినాడ బీచ్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. స్థానికంగా పర్యాటక అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యల గురించి అధికారులని అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ అందమైన సముద్రం ఒకవైపు, పక్కనే ఆనుకొని బ్యాక్‌వాటర్‌తో కూడిన క్రీక్ మరోవైపు, సమీపంలో పచ్చదనంతో కలిపిసుందరమైన ప్రాంతంగా కాకినాడ బీచ్ పర్యాటకులను ఆకర్షిస్తుందన్నారు. గతంలో కాకినాడ బీచ్ ప్రాంతాన్ని పట్టించుకోకపోవడం వల్ల అభివృద్ధి కుంటుపడిందన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో స్వదేశీ దర్శన్ పథకం కింద కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించినప్పటికీ వాటిని పూర్తి చేయడంలో అశ్రద్ధ వహించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని పర్యాటక ప్రాజెక్టులను పట్టాలెక్కించి, తద్వారా పర్యాటక రంగంలో అభివృద్ధి సాధించాలని సంకల్పించిందన్నారు. ఈ నేపథ్యంలో కాకినాడ బీచ్ ప్రాంతంలో పర్యటిస్తున్నామన్నారు.

జనవరి నాటికి కాకినాడ బీచ్ ప్రాంతంలో బీచ్ ఫెస్టివల్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఈ క్రమంలో అక్టోబర్ నాటికి జెట్ స్పేస్, వాటర్ స్పోర్ట్స్ ఏర్పాటు చేసి సుందర ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.. అక్టోబర్ రెండవ వారం నాటికి ఈ ప్రాంతాన్ని పర్యాటకులకు వినియోగంలోకి తెచ్చేలా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడతామన్నారు. ఇంకా ఏవైనా పనులు మిగిలిపోయి ఉంటే అంచలంచెలుగా వాటిని పూర్తి చేస్తామన్నారు. ప్రధానంగా బీచ్ ప్రాంతంలో 16 రూములు, కెఫ్టేరియా, ఫౌంటైన్స్‌ను అభివృద్ధి చేయాలని భావిస్తున్నామన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను ప్రారంభోత్సవానికి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తామని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

పిఠాపురంలోని యూ.కొత్తపల్లిలో స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్‌ను సందర్శించిన అనంతరం మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ గత పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడం, న్యాయపరమైన సమస్యలతో మంచి ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించి, ప్రారంభించిన ఈ సంస్థ రీర్యమైందన్నారు. ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో, స్థానిక నాయకత్వంతో కలిసి త్వరితగతిన న్యాయపరమైన చిక్కులను అధిగమించి అందుబాటులోకి తెస్తామన్నారు. ఎంతో ప్రాముఖ్యత సంతరించుకున్న హోటల్ మేనేజ్మెంట్ రంగంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని, ఈ నేపథ్యంలో అడ్డంకులు తొలగించి, నిధులు సమీకరించి, హోటల్ మేనేజ్మెంట్ సంస్థను త్వరితగతిన ప్రారంభిస్తామన్నారు. తద్వారా కిచెన్, ఫ్రంట్ ఆఫీస్, అన్ని విభాగాల్లో శిక్షణ పొందిన విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు.

కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ కాకినాడ పార్లమెంట్ పరిధిలోని స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్‌లో స్థానిక విద్యార్థుల కోటా అంశం ఆలోచించాలని కోరారు. ఉత్తీర్ణులైన ప్రతి విద్యార్థికి నూటికి నూరు శాతం ఉపాధి కలిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

**- చదువుకుంటే ఏదైనా సాధ్యమే**

**- విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలి**

**- గురుకులాల్లో విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలి**

**- మంత్రి దోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి**



మైలవరం (చైతన్యరథం) విద్యకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శనివారం నాడు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్స్ సెక్రటరీ ప్రసన్న వెంకటేష్‌తో కలిసి మంత్రి ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం, కుంటముక్కల, రెడ్డిగూడెం మండలం రంగాపురం బాలికల గురుకుల పాఠశాలలను సందర్శించారు. మొదటగా కుంటముక్కల పాఠశాలలో వరదలకు పడిపోయిన ప్రహరీ గోడ, మరుగుదొడ్లు, పాఠశాల పరిసరాలు పరిశీలించారు.కూలిపోయిన ప్రహరీ గోడను యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలని అధికారులను ఆదేశించారు. గోడ నిర్మాణం పూర్తయ్యే లోపు రాత్రిపూట పాఠశాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు.

అనంతరం రెడ్డిగూడెం మండలం రంగాపురం బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారితో ముచ్చటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గురుకులాల్లో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. గురుకులాల్లో బాలికలకు డిగ్రీ, ఐటీఐ కోర్సులు అందుబాటులోకి తెస్తామన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థుల్ని గుర్తించి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. చదువు ఉంటే ఏదయినా సాధ్యమేనని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తుంది, కష్టపడి చదివి మీ తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలని మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి అన్నారు.

# సంక్షోభంలోనూ సంక్షేమాన్ని అందిస్తున్న ప్రభుత్వం

**- ప్రజల మధ్య ప్రభుత్వం 100 రోజుల పండుగ**

**- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



సంబేపల్లి(చైతన్యరథం): ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ఆర్థిక సంక్షోభంలోనూ ప్రజలందరికీ సంక్షేమాన్ని అందిస్తున్నామని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. శనివారం అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం లో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి మాట్లాడుతూ.... ప్రభుత్వం ఆర్థికంగా ఎన్నో సవాళ్లు, ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రజలందరికీ ప్రభుత్వ పథకాల లబ్ధిని చేకూర్చడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. ఇది ప్రజల ప్రభుత్వమని, ప్రజలందరికీ న్యాయం చేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసుకునేందుకు నేడు వందరోజుల పండుగను ప్రజల మధ్య జరుపుకుంటున్నామన్నారు. గత ప్రభుత్వంలో ఎన్నో కష్టాలు ఎదుర్కొన్న ప్రజలు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత స్వేచ్ఛా, సంతోషాలతో జీవనం గడుపుతున్నారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తూ ముందుకు వెళుతున్నామన్నారు.

చెప్పిన మాట ప్రకారం పెన్షన్ మొత్తాన్ని రూ.4వేలకు పెంచామన్నారు. నిరోగులకు మేలు చేసేలా 16,437 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించామన్నారు. పేదల ఆకలి తీర్చేలా అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించామన్నారు. రైతు వ్యతిరేక ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దుచేశామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా విజయవాడ నగరాన్ని వరదలు ముంచెత్తితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 10 రోజులపాటు బస్సులోనే ఉండి, వరద బాధితులకు భోజనం, నీళ్లు, వైద్యసాయం వంటి అన్ని వసతులు ఏర్పాటు చేసి మానవత్వాన్ని చాటుకున్నారన్నారు.

పోలవరం ప్రాజెక్ట్, రాజధాని అమరావతి నిర్మాణాలను ముందుకు తీసుకెళ్లేందుకు సీఎం చంద్రబాబు తీవ్రంగా కృషి చేస్తున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నాసిరక మద్యం తాగి ప్రజలు అనారోగ్యానికి గురయ్యే వారని, కూటమి ప్రభుత్వంలో అక్టోబర్ నుంచి నాణ్యమైన మద్యం విధానాన్ని అమలులోకి వస్తోందన్నారు.

రాబోయే ఐదు సంవత్సరాలలో రాష్ట్ర అభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా రాయచోటి నియోజకవర్గాన్ని కూడా రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చేందుకు కృషి చేస్తామన్నారు. ఇందుకు ప్రజలందరూ సహకరించి ముందుకు రావాలన్నారు. అనంతరం ఇది మంచి ప్రభుత్వం అనే కరపత్రాలను మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రంగస్వామి, డీపీఓ ధనలక్ష్మి, హౌసింగ్ పీడీ శివయ్య, డీఆర్డీఏ పీడీ సత్యనారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆదర్శ నియోజకవర్గంగా నూజివీడును తీర్చిదిద్దుతా

**- మంత్రి కొలుసు పార్థసారథి**



నూజివీడు(చైతన్యరథం): నూజివీడు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఏలూరు జిల్లా నూజివీడులోని ఎం.ఆర్. అప్పారావు కాలనీలో తాగునీటి పైపులైన్ల నిర్మాణానికి శనివారం మంత్రి పార్థసారథి శంకుస్థాపన చేశారు. ఎన్డీఏ కూటమి వంద రోజుల పండుగ కార్యక్రమంలో భాగంగా 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంపై ముద్రించిన స్టిక్కర్‌ను ప్రజల ఇళ్లకు వెళ్లి అంటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం గత 100 రోజులల్లో చేపట్టిన అభివృద్ధి పనులను తెలియజేసి, వారి సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పార్థసారథి మాట్లాడుతూ నూజివీడు నియోజకవర్గ అభివృద్ధికి పెద్ద పాలేరును అవుతానని ఎన్నికలకు ముందు ఇచ్చిన మాటకు ఇప్పటికీ కట్టుబడి ఉన్నానని, నూజివీడు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి, రాష్ట్రానికే మోడల్ నియోజకవర్గంగా నిలబెడతానన్నారు. నూజివీడు పట్టణం అంతా ఒకేవిధమైన డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ మేరకు టెండర్లు పిలిచామని, నెలరోజుల్లోగా పనులు ప్రారంభిస్తామన్నారు. నూజివీడులో అతిపెద్దదైన ఎంఆర్ అప్పారావు కాలనీ అభివృద్ధికి అవసరమైన త్రాగునీరు, విద్యుత్, డ్రైనేజ్, వీధి దీపాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. కాలనీలో తాగునీటి సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కార చర్యలు తీసుకుంటామన్నారు. ఎంఆర్ అప్పారావు కాలనీలోని 24 రోడ్లలో 10 రోడ్లలో పైపులైన్ల ఏర్పాటుకు నిధులు మంజూరు చేశారని, మిగిలిన రోడ్లలో కూడా పైపులైన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారు. కాలనీ ప్రజలకు రవాణా సౌకర్యం కల్పిస్తామని, ఆర్టీసీ బస్ సర్వీస్ ఏర్పాటు చేస్తామన్నారు. కాలనీలో ఆసుపత్రి నిర్మాణ పనులు నెలలోగా పూర్తి చేసి వినియోగంలోనికి తీసుకురావాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ రామిశెట్టి త్రివేణి దుర్గ, పలువురు అధికారులు, ప్రముఖులు బర్మా ఫణిబాబు, కాపా శ్రీనివాసరావు , తలపంటి రాజశేఖర్, చెరుకూరి దుర్గాప్రసాద్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నూజివీడు పట్టణంలోని స్వయం సహాయక సంఘాల మహిళలు వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి 25 వేల రూపాయల చెక్కును మంత్రి పార్థసారథికి అందించారు. విపత్తు సమయంలో మానవత్వంతో స్పందించి విరాళం అందజేసిన మహిళలను మంత్రి అభినందించారు.

# లడ్డూ వ్యవహారంపై గుంటూరులో నిరసనలు

◆గుంటూరులో హిందూ ధార్మిక సంఘాలు, శ్రీ వెంకటేశ్వర భక్త బృందం నిరసన

◆సుబ్బారెడ్డి, ధర్మారెడ్డిని అరెస్టు చేయాలని రోడ్డుపై బైఠాయింపు

◆వైసీపీ, జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు



గుంటూరు (చైతన్యరథం): తిరుమలలో ఘోరమైన అపచారం జరిగిందని, శ్రీ వెంకటేశ్వరస్వామి వారికి ప్రీతికరమైన లడ్డూలో గొడ్డు మాంసం, చేప నూనె, జంతు కళేభరాలతో కూడిన కల్తీ నూనెలు నెయ్యిలో కలపడం అత్యంత దారుణమని గుంటూరు నగరంలోని శ్రీ వెంకటేశ్వర భక్త బృందం నిరసన చేపట్టింది. స్వామి వారి భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా నాటి పాలక మండలి సభ్యుల వ్యవహారశైలీ ఉందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల లడ్డూలో అపవిత్రం చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ... శనివారం నగరంలోని ప్రకాశం చౌక్ సెంటర్ నందు హిందూ ధర్మిక సంఘాలు, ప్రజా సంఘాలు, వెంకటేశ్వర స్వామి భక్త బృందం ఆధ్వర్యంలో శాంతియుత నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా నాలుగు అడుగుల వెంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాన్ని ప్రకాశం చౌక్ సెంటర్లో ఏర్పాటు చేసి శాస్త్రోక్తంగా వేద పండితులతో వెంకటేశ్వర స్వామి వారికి అష్టోత్తర శతనామావళి, హారతి నైవేద్య, కైకర్యాలు నిర్వహించారు. తిరుమల పవిత్రతను అపచారాలను అవినీతి చేస్తున్న రాజకీయ నాయకులకు తగు రీతిలో శిక్ష విధించాలని, దేవుడు సొమ్మును అప్పనంగా దోచుకున్న టీటీడీ బోర్డు సభ్యులను ప్రభుత్వాధినేతలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు సిరిపురపు శ్రీధర్ శర్మ, వనమా నరేంద్ర, జంధ్యాల రామలింగేశ్వర శాస్త్రి, దాసరి రాము, వావిలాల కుమార్ తదితరులు మాట్లాడుతూ... ప్రపంచంలోనే అత్యధిక భక్తులు కలిగిన కలియుగ దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఘోరమైన అపచారాని పాల్పడ్డారని, లడ్డూ తయారీలో వినియోగించే నెయ్యిని కల్తీ చేయడం దుర్మార్గమన్నారు. కమీషన్లకు కక్కుర్తి పడి నాటి టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఈవో ధర్మారెడ్డి శ్రీవారి నెయ్యి టెండర్లలో అక్రమాలకు పాల్పడ్డారని అన్నారు. ఇంతటి ఘోర పాపానికి ఒడిగట్టిన వారు శిక్ష అనుభవించాల్సిందేనన్నారు. తిరుమలలో చోటుచేసుకున్న ఈ వ్యవహారంలో సీబీఐ విచారణ చేయించాలని, కారకులను కఠినంగా శిక్షించాలన్నారు. వైసీపీ పాలనలో హిందూ మతం, ఆలయాలపై ఎన్నో దాడులు జరిగాయని, రాముడి తల నరికేశారని, లక్ష్మీనరసింహా స్వామి వారి రథాన్ని తగలబెట్టారని, ఆంజనేయు స్వామి వారి విగ్రహాన్ని ధ్వంసం చేయడంతో పాటు... విజయవాడ కనకదుర్గమ్మ వారి వెండి రథానికి ఉండే సింహాలను దొంగలించారని ఇలా హిందూ మతంపై వైసీపీ హయంలో పెద్దఎత్తున దాడి జరిగిందన్నారు. తిరుమలలో జరుగుతున్న అపచారాలపై సిట్టింగ్ జడ్జి ద్వారా విచారణ జరిపించాలన్నారు. తిరుమల బ్రహ్మోత్సవాలకు ఏనాడు సతీసమేతంగా జగన్ హాజరు కాలేదని, స్వామివారి ప్రసాదాన్ని సైతం స్వీకరించలేదన్నారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న జగన్.... జెరూసలేం, లండన్ పర్యటనలకు వెళ్లింది క్రిస్టియన్ ఛారిటీస్ నిధుల కోసమేనని వారు ఆరోపించారు. తిరుమల వెంకటేశ్వర స్వామితో పాటు ఇతర దేవాలయాల్లోని దేవతలకు అపచారాలు చేశారో , చేస్తున్నారో వారందరికీ దైవం ఖచ్చితంగా బతికుండగానే శిక్ష విధిస్తుందన్నారు. శ్రీవారి ఏడుకొండలు ఎందుకు రెండు కొండలేనన్న వారు ఏమైరో మనం చూశామని, ఇప్పుడు శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చేసిన వారు ఏమైపోతారో ఆ భగవంతుడికే తెలియాలన్నారు. గత ఐదేళ్లుగా వైసీపీ నాయకులు తిరుమలలో దోచుకున్న సొమ్మును వెంటనే స్వామివారి హుండీలో వేయాలని లేని పక్షంలో వంశపారంపర్యంగా శిక్ష అనుభవించక తప్పదని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎండపల్లి శబరి, పెద్దింటి చైతన్య కృష్ణ, చిలుమూరు ఫని, షేక్ బాజీ, వడ్డమాను ప్రసాద్, కూరపాటి కిషోర్, ఇలూరి శ్రీనివాసు, వేదాంతం హరినాథ్, సంజీవ్, వడ్లమూడి రాజా, కొప్పర్తి సీతారమేష్, ఫణ్మిడిగంటం రమణయ్య,వెలగలేటి గంగాధర్,, బొడ్డుపల్లి శ్రీనివాస్, నారాయణరెడ్డి, ఎన్జీవో అసోసియేషన్ మూర్తి, గుండు జ్ఞానేశ్వర్, పట్టాభిరాముడు, రాజ్ కుమార్, ఆంజనేయులు, అన్నా లక్ష్మి, లీల, చెరక కుమార్ గౌడ్, తుమ్మెద కొమ్మిన నరేష్, రాజేష్, మునిపల్లె మునిపల్లి తేజ, బాలు, వంశీ, గుత్తికొండ శ్రీనివాస్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# కమీషన్ల కోసం కక్కుర్తి పనులు

◆వైసీపీ అవినీతికి పరాకాష్ట కల్తీ నెయ్యి

◆కోట్ల మంది భక్తుల మనోభావాలు దెబ్బతీశారు

◆టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ ఆగ్రహం



విజయవాడ, చైతన్యరథం: వైసీపీ ప్రభుత్వంలో వైవీ సుబ్బారెడ్డి కమీషన్ల కోసం కక్కుర్తితో తిరుమల స్వామివారి లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ మండిపడ్డారు. విజయవాడలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టీటీడీ లడ్డులో జంతువుల కొవ్వు ఉపయోగించి కోట్ల మంది భక్తుల మనోభావాలు దెబ్బతీశారన్నారు. పరమ పవిత్రమైన తిరుమలలో ఇంతటి ఘోర అపచారానికి పాల్పడిన నీచులపై కఠిన చర్యలు తీసుకోవాలని రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల మనోభావాలతో ఎవరూ చెలగాటం ఆడవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక టీటీడీలో ప్రక్షాళన చేస్తున్నట్లు తెలిపారు. తిరుమలలో 1817 నుంచి శ్రీవారికి లడ్డు ప్రసాదం తయారు చేస్తున్నట్లు తెలిపారు. అనేక దేవాలయాల్లో ఈ లడ్డు తరహాలో తయారు చేయడానికి ప్రయత్నించి విఫలమయ్యారని చెప్పారు. చివరకు అయోధ్యలో కూడా తిరుమల లాంటి లడ్డు తయారు చేయాలని చూశారని, కానీ అది సాధ్యం కాలేదన్నారు. తిరుమల శ్రీవారి లడ్డుకు అంతటి ప్రత్యేకత ఉందని, దానిని వైసీపీ పాలకులు దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు తిరుమల తిరుపతి దేవస్థానం వారు శ్రీవారి ప్రసాదం తయారీలో జరిగిన అపచారం నేపథ్యంలో సంప్రోక్షణకు శ్రీకారం చుట్టారని చెప్పారు. అందుకోసం మూడు రోజుల పాటు మహా శాంతి యాగం నిర్వహించాలని టీటీడీ నిర్ణయించిందని పాతర్ల రమేష్ తెలిపారు.

# అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా చంద్రబాబు పాలన

◆ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి స్పష్టీకరణ



కావలి (చైతన్యరథం): అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. కావలి నియోజకవర్గంలోని దగదర్తి మండలం చెన్నూరు మేజర్ పంచాయతీలో శనివారం రెండవ రోజు "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వంలో జరిగిన 100 రోజుల పాలన వివరిస్తూ ఎమ్మెల్యే కరపత్రాలు పంపిణీ చేశారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం మంచి పాలన అందిస్తుందన్నారు. 100 రోజులు ఎన్డీయే పాలనలో సీఎం చంద్రబాబునాయుడు అనేక సంక్షేమ పథకాలు అందజేసి ప్రజల చేత "ఇది మంచి ప్రభుత్వం" అని అనిపించుకుంటుందన్నారు. అవ్వ తాతల పెన్షన్ 4000, వికలాంగుల పెన్షన్ 6000 చేయడం జరిగిందన్నారు. లక్షలాదిమంది పేదల ఆకలి తీర్చే "అన్న క్యాంటీన్లు", యువత భవిష్యత్తుకు "మెగాడీఎస్సీ" ప్రజల ఆస్తుల భద్రతకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, వరద బాధితులను ఆదుకోవడం లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు సాగుతుందన్నారు. కేంద్రం, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాలు ఉన్నాయని ప్రజల కోసమే పని చేస్తున్నాయని తెలిపారు. మండలంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ ఇల్లు వచ్చేలా కృషి చేస్తానన్నారు. రైతుల కష్టాలు తెలిసిన రైతు బిడ్డను అని, అందుకే డిఆర్ ఛానెల్, డిఎం ఛానెల్ ద్వారా పొలాలకు సాగు నీరు అందిస్తానన్నారు. దగదర్తి - బుచ్చి రోడ్డును త్వరగా పూర్తి చేయిస్తానన్నారు. చెరువుల ఆక్రమణలను తొలగిస్తామని, అన్యాక్రాంతం కాకుండా చూస్తానన్నారు. దామవరం ఎయిర్ పోర్టు కట్టడం కోసం, భూసేకరణ నిమిత్తం 100 రోజుల్లోనే రూ.96 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించడం జరిగిందన్నారు. దగదర్తిలో త్వరలో అన్నక్యాంటిన్ రాబోతుందన్నారు. చంద్రబాబు నాయకత్వంలోని ఈ మంచి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీదేవి, దగదర్తి మండల టీడీపీ అధ్యక్షులు అల్లం హనుమంతరావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, కండ్లగుంట మధుబాబు నాయుడు, జలదంకి శ్రీహరి నాయుడు, చెన్నూరు సర్పంచ్ నాయక్, పొపన మల్లికార్జున రెడ్డి, జనసేన నాయకులు వెంకట్ యాదవ్, అధికారులు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# కోటంరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ కార్పొరేటర్లు

◆కోలాహలంగా మారిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం



నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు జిల్లాలో వైసీపీ ఇకపై కనిపించే పరిస్థితి లేదని, జగన్ రెడ్డి నాయకత్వంపై నమ్మకం లేనే చాలా మంది ద్వితీయ శ్రేణి నాయకత్వం ఈ రోజు వైసీపీని వీడి టీడీపీలో చేరుతున్నారని నెల్లూరు రూరల్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వ్యాఖ్యానించారు. శనివారం వైసీపీకి చెందిన పలువురు కార్పొరేటర్లు శ్రీధర్ రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... 'నన్ను నమ్మి వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి మంచి మనస్సు చేసుకొని టీడీపీ లో చేరిన కార్పొరేటర్లను గౌరవంగా చూసుకునే బాధ్యత నాది. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అందరం కలసి పనిచేద్దాం. అందరికి ఆహ్వానం పలుకుతున్నాను రండి. నాకు ఓటు వేయనివారు, నాకు వ్యతిరేకంగా చేసినవాళ్లకు కూడా మీకు ఏమైనా సమస్యలు ఉంటే మీరు స్వేచ్ఛగా రండి. నాకు చేతనైనంత సాయం చేస్తాను.' అని కోటంరెడ్డి వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభాస్‌పై మాళవిక ప్రశంసలు




వరుస విజయాలతో జోష్ మీదున్న ప్రభాస్ ప్రస్తుతం 'రాజాసాబ్'తో బిజీగా ఉన్నారు. మారుతి దర్శకత్వంలో సిద్ధమవుతోన్న చిత్రమిది. రొమాంటిక్ హారర్ కామెడీ నేపథ్యంలో ఇది తెరకెక్కుతోంది. ఇందులో ప్రభాస్ సరసన మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమారి తదితరులు ఆడి పాడనున్నారు. తాజాగా ఈ సినిమా గురించి మాళవిక ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. తన తాజా చిత్రం 'యుధ్రా' ప్రచారంలో పాల్గొన్న ఆమె 'రాజాసాబ్' షూటింగ్‌పై ఓ అప్డేట్ ఇచ్చారు.

"రాజాసాబ్ రొమాంటిక్ కామెడీగా రానుంది. నేను ఈ చిత్రంతో తెలుగు పరిశ్రమలో అడుగు పెట్టబోతున్నందుకు ఆనందంగా ఉంది. ఇప్పటివరకు సరైన స్క్రిప్ట్ కోసం ఎదురుచూశాను. ఇందులో నా పాత్రకు ప్రాధాన్యం ఉంది. ఇలాంటి సినిమాలో అవ కాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నా. అవుట్ అండ్ అవుట్ ఎంటర్టైనర్‌గా ఇది ముస్తాబవుతోంది. ప్రస్తుతం సగం షూటింగ్ పూర్తయింది. ప్రభాస్ ఇంటి భోజనానికి ఎవరైనా ఫిదా కావాల్సిందే. భోజనమంటే ఏదో ఒక కర్రీ, బిర్యానీ తెప్పించడం కాదు.. ఏకంగా పెద్దపెద్ద పాత్రల్లో ఒక గ్రామానికి సరిపోయేంత ఆహారాన్ని ఏర్పాటుచేస్తాడు. ఇప్పటివరకు నేను అలాంటి రుచికరమైన ఆహారాన్ని తినలేదు" అంటూ ప్రభాస్‌పై మాళవిక ప్రశంసలు కురిపించారు.

'రాజాసాబ్' విషయానికొస్తే.. యూవీ క్రియేషన్స్ పతాకంపై ఇది రానుంది. విలేజ్ బ్యాక్డ్రాప్లో హారర్ ఎలిమెంట్స్‌తో తీర్చిదిద్దుతున్నట్లు టాక్. ఇప్పటివరకూ ప్రభాస్ చేయని సరికొత్త పాత్రలో కనిపించనున్నారు. అంతేకాదు, మూవీ విజువల్ వండర్ ఉంటుందని నిర్మాత ఓ సందర్భంలో తెలిపారు. 'బాహుబలి' తర్వాత భారీ బడ్జెట్ చిత్రాల్లో కనిపించిన ప్రభాస్ పాత్ర ఇందులో రిఫ్రెషింగ్ ఉంటుందని, అభిమానులను ఎంటర్టైన్ చేస్తుందని ఆయన అన్నారు. ఈ సినిమా 2025 ఏప్రిల్ 10న విడుదల కానున్న విషయం తెలిసిందే.

# తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ 3 విజేతగా నజీరుద్దీన్ షేక్



ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ ఆహా వైవిధ్యమైన కార్యక్రమాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఇందులో ప్రసారమవుతున్న కార్యక్రమాల్లో తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ 3 కి ఎలాంటి ఫాలోయింగ్ ఉందో ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. ఈ పాటల కాంపిటీషన్‌లో కొత్త ట్యాలెంట్‌ను ప్రోత్సహిస్తూ వారిలోని ప్రతిభను ప్రపంచానికి చాటిచెబుతున్నారు.

అయితే, ఈ తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ 3 కార్యక్రమం ఎట్టకేలకు గ్రాండ్ ఫినాలేకు చేరుకుంది. దీంతో ఈసారి తెలుగు ఇండియన్ ఐడల్‌గా ఎవరు నిలుస్తారా అని అందరూ ఆసక్తిగా చూస్తూ వచ్చారు. 26 వారాలుగా సాగుతున్న తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ 3 విజేత ఎవరనేది న్యాయనిర్ణేతలు తేల్చేశారు. టాప్-3 స్థానాల్లో పోటీ పడ్డ జీవి శ్రీ కీర్తి, అనిరుధ్ సుస్వరం, నజీరుద్దీన్ షేక్‌లలో తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ 3 విజేతగా నజీరుద్దీన్ నిలిచాడు.

ఆంధ్రప్రదేశ్‌కి చెందిన ఓ మోటార్ మెకానిక్ కుమారుడైన నజీరుద్దీన్ షేక్ తన గాత్రంతో ప్రేక్షకులతో పాటు న్యాయనిర్ణేతలను కూడా మెప్పించాడు. ఈ ట్యాలెంటెడ్ సింగర్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నెక్స్ట్ మూవీ 'ఓజీ'లో పాట పాడే అవకాశం కూడా దక్కించుకోవడం విశేషం. ఇక ఈ ప్రోగ్రాంకి థమన్, సింగర్ కార్తీక్, గీతా మాధురి జడ్జీలుగా వ్యవహరించారు.

# వెంకీ-అనిల్ మూవీ సెట్స్‌లో సందడి చేసిన బాలయ్య



టాలీవుడ్ స్టార్ హీరో విక్టరీ వెంకటేష్, సక్సెస్ చిత్రాల దర్శకుడు అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో ముచ్చటగా మూడో సినిమా షూటింగ్ జరుపుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాను 'వెంకీ-అనిల్ 3' అనే వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కిస్తున్నారు మేకర్స్. ఇప్పటికే ఈ చిత్ర షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా ఈ చిత్ర సెట్స్‌లో మరో స్టార్ హీరో నందమూరి బాలకృష్ణ సందడి చేశాడు.

గతంలో అనిల్ రావిపూడి డైరెక్షన్‌లో నందమూరి బాలకృష్ణ 'భగవంత్ కేసరి' వంటి బ్లాక్‌బస్టర్ హిట్ చిత్రంలో నటించాడు. దీంతో ఇప్పుడు ఈ డైరెక్టర్ వెంకటేష్‌తో తెరకెక్కిస్తున్న సినిమా సెట్స్‌లో ఆయన కాసేపు సందడి చేశాడు. సినిమా షూటింగ్ వివరాలు చిత్ర యూనిట్‌ను అడిగి తెలుసుకున్నాడు. ఇక వెంకటేష్‌తో పాటు అనిల్ రావిపూడితో బాలయ్య చేసిన సందడికి సంబంధించిన ఓ వీడియో మేకర్స్ నెట్టింట రిలీజ్ చేశారు.

కాగా, ఈ సినిమాను పూర్తి యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా చిత్ర యూనిట్ రూపొందిస్తోంది. ఇందులో వెంకటేష్ ఓ ఎక్స్ కాప్‌గా కనిపిస్తాడు. ఆయన సరసన అందాల భామలు ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ సినిమాకు భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నాడు. స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు ఈ చిత్రాన్ని ప్రొడ్యూస్ చేస్తున్నాడు.

# 26 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో సరిపోదా శనివారం

నాచురల్ స్టార్ నాని హీరోగా యంగ్ హీరోయిన్ ప్రియాంక మోహన్ హీరోయిన్ గా దర్శకుడు వివేక్ ఆత్రేయ తెరకెక్కించిన రీసెంట్ సూపర్ హిట్ చిత్రం "సరిపోదా శనివారం". మరి రిలీజ్ కి ముందు సెట్ చేసుకున్న బజ్ ని మ్యాచ్ చేస్తూ అంతకు మించిన హిట్ గానే ఈ సినిమా నిలిచి అదరగొట్టింది. అంతే కాకుండా యూఎస్ మార్కెట్ లో కూడా ఈ చిత్రం ఏకంగా నాని కెరీర్లోనే బిగ్గెస్ట్ గ్రాసర్ గా నిలిచి దుమ్ము లేపింది.

అయితే గత కొన్నాళ్ల నుంచి ఈ చిత్రం ఓటీటీ ఎంట్రీ ఈ సెప్టెంబర్ 27న అలా ఉంటుంది అని బజ్ వచ్చింది. కానీ ఇప్పుడు దీనిపై అఫీషియల్ క్లారిటీ అయితే వచ్చేసింది అని చెప్పాలి. ఈ చిత్రాన్ని దిగ్గజ స్ట్రీమింగ్ సంస్థ నెట్ ఫ్లిక్స్ వారు ఈ సెప్టెంబర్ 26 నుంచి తమ స్ట్రీమింగ్ యాప్ లో పాన్ ఇండియా భాషల్లో స్ట్రీమింగ్ కి తీసుకొస్తున్నట్టుగా ఖరారు చేసేసారు. మరి ఈ సినిమా కోసం ఎదురు చూస్తున్న వారికి ఇది గుడ్ న్యూస్ అని చెప్పాలి.



# చంద్రబాబు-పవన్‌కు థాంక్స్ చెప్పిన ఎన్టీఆర్

ప్రస్తుతం పాన్ ఇండియా ఆడియెన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న అవైటెడ్ చిత్రం "దేవర" కోసం అందరికీ తెలిసిందే. మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ హీరోగా నటించిన ఈ చిత్రాన్ని దర్శకుడు కొరటాల శివ తెరకెక్కించారు. మరి భారీ యాక్షన్‌తో కూడిన పీరియాడిక్ డ్రామాగా ఈ చిత్రం విడుదలకి వస్తుండగా మన తెలుగు రాష్ట్రాల్లో కూడా భారీ ప్లానింగ్‌లు దేవర కోసం జరుగుతున్నాయి.

అలా ఏపీ ప్రభుత్వం దేవర కోసం 27 తెల్లవారు 12 గంటలతోనే మొదటి షోస్ కి పర్మిషన్స్ ఇవ్వడమే కాకుండా టికెట్ ధరల పెంపునకు కూడా అనుమతి ఇచ్చారు. దీనితో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి అలాగే ఉప ముఖ్యమంత్రి టాలీవుడ్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌కి కూడా తారక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాడు.

తెలుగు సినిమాకి ఇంతలా సపోర్ట్ చేస్తూ నిలిచినందుకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను అని అలాగే సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ గారికి కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టుగా దేవర విషయంలో తారక్ ఆనందం వ్యక్తం చేసాడు. దీనితో పవన్, తారక్ అభిమానులు కూడా సోషల్ మీడియాలో ఆనందం వ్యక్తం చేస్తూ దేవర కోసం ఎదురు చూస్తున్నారు.

# దుల్కర్ సల్మాన్‌తో దేవర.. కేరళలో మాస్ వేవ్!



మ్యాన్ ఆఫ్ మాసెస్ జూ.ఎన్టీఆర్ లేటెస్ట్ మూవీ 'దేవర' సెన్సేషన్‌కి మరో 6 రోజులు మాత్రమే ఉంది. దీంతో అభిమానులు ఈ సినిమాను ఎప్పుడెప్పుడు చూద్దామా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక ఈ సినిమాను దర్శకుడు కొరటాల శివ పూర్తి యాక్షన్ డ్రామాగా తెరకెక్కించగా, పాన్ ఇండియా మూవీగా ఇది భారీ స్థాయిలో రిలీజ్ కానుంది.

అయితే, ఈ సినిమాను కేరళలోనూ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా రిలీజ్ చేస్తున్నారు. ఈ చిత్ర కేరళ రైట్స్‌ను ప్రముఖ హీరో దుల్కర్ సల్మాన్‌కి చెందిన వేఫారర్ ఫిల్మ్స్ సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు తాజాగా ఎన్టీఆర్‌ను కలిసారు. దీనికి సంబంధించిన ఫోటో నెట్టింట చక్కర్లు కొడుతోంది. సెప్టెంబర్ 27న కేరళలో ఓ కొత్త చరిత్ర ఖాయం అని వారు ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేస్తున్నారు.

'దేవర' లాంటి బిగ్గెస్ట్ మాస్ మూవీని పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ చేస్తుండటంతో ఈ సినిమా ఎలాంటి వండర్స్ క్రియేట్ చేస్తుందా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. ఇక ఈ సినిమాలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా సైఫ్ అలీ ఖాన్ విలన్ పాత్రలో నటిస్తున్నాడు. అనిరుధ్ రవిచందర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నాడు.

# సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో అశోక్ గల్లా లేటెస్ట్ ప్రాజెక్ట్

మన టాలీవుడ్ లో ఉన్నటువంటి మంచి పాపులర్ నిర్మాణ సంస్థల్లో ఒక వైపు అగ్ర కథానాయకులతో భారీ చిత్రాలు చేస్తూనే, మరోవైపు యువ ప్రతిభను ప్రోత్సహిస్తూ వైవిధ్యమైన చిత్రాలను నిర్మిస్తున్న ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ కూడా ఒకటి. మరి లేటెస్ట్ గా వీరి నుంచి మరో కొత్త చిత్రం ప్రారంభం అయ్యింది. తన మొదటి సినిమా తోనే మెప్పించిన యువ నటుడు అశోక్ గల్లా కథానాయకుడిగా ప్రొడక్షన్ నెం.27 చిత్రం పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది.

నేడు సినీ ప్రముఖుల సమక్షంలో చిత్ర ప్రారంభోత్సవం ఎంతో వైభవంగా జరిగింది. నమ్రత ఘట్టమనేని ఫస్ట్ క్లాప్ ఇవ్వగా, పద్మ గల్లా మరియు మంజుల స్వరూప్ తమ చేతుల మీదుగా స్క్రిప్ట్‌ని చిత్ర బృందానికి అందజేశారు. చిత్రం ఘన విజయం సాధించాలని కోరుకుంటూ చిత్ర బృందానికి అతిథులు శుభాకాంక్షలు తెలిపారు.

మంచి రొమాంటిక్ కామెడీ డ్రామాగా రూపొందుతోన్న ఈ చిత్రంలో



అశోక్ గల్లాతో పాటు 'మ్యాడ్' ఫేమ్ శ్రీ గౌరీ ప్రియ, 'కోట బొమ్మాళి పి.ఎస్' ఫేమ్ రాహుల్ విజయ్, శివాత్మిక ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. అమెరికా నేపథ్యంలో తెరకెక్కనున్న ఈ చిత్రానికి యువ దర్శకుడు ఉద్భవ్ రచన, దర్శకత్వం వహిస్తున్నారు. సెప్టెంబర్ నెలాఖరు నుంచి చిత్ర బృందం రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించనుంది.

# భారీ లక్ష్య ఛేదనలో ఎదురీదుతున్న బంగ్లా

**లక్ష్యం 515**
**ప్రస్తుతం 158/4**

బంగ్లాదేశ్‌తో చెన్నై వేదికగా జరుగుతున్న తొలి టెస్టులో టీమిండియా విజయం దిశగా పయనిస్తోంది. 515 పరుగుల విజయలక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన బంగ్లా జట్టు మూడో రోజు శనివారం ఆట ముగిసే సమయానికి 4 వికెట్లు చేజార్చుకుని 158 పరుగులు చేసింది.

విజయానికి బంగ్లాదేశ్ 357 పరుగుల దూరంలో ఉంది. వెలుతురులేమి కారణంగా శనివారం ఆట కాసేపు ముందుగా ముగిసింది. 515 పరుగుల భారీ లక్ష్యంతో ఛేదనకు దిగిన బంగ్లాదేశ్ నిలకడగా ఇన్నింగ్స్ ఆరంభించింది. బంగ్లా ఓపెనర్లు జకీర్ హసన్ (33: 47 బంతుల్లో, 5 ఫోర్లు, 1 సిక్సర్), షాద్మాన్ ఇస్లామ్ (35: 68 బంతుల్లో, 3 ఫోర్లు) తొలి వికెట్‌కు 62 పరుగులు జోడించారు. రెండో సెషన్ ఆఖర్లో బ్యాటింగ్‌కు వచ్చిన వీరిద్దరు భారత బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నారు.

ఆఖరి సెషన్ మొదలైన కాసేపటికే బంగ్లాదేశ్‌ను బుమ్రా దెబ్బకొట్టాడు. జకీర్‌ను పెవిలియన్‌కు చేర్చాడు. ఆ తర్వాత వికెట్ల వేటను అశ్విన్ ప్రారంభించాడు. కుదురుకున్న బ్యాటర్లను తెలివిగా క్రమం తప్పకుండా ఔట్ చేశాడు. అయితే వికెట్లు పడుతున్నా బంగ్లా బ్యాటర్లు కాస్త దూకుడుగా బ్యాటింగ్ చేయడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో బంగ్లా కెప్టెన్ నజ్ముల్ హొస్సేన్ షాంటో (51 బ్యాటింగ్‌ 60 బంతుల్లో, 4 ఫోర్లు, 3 సిక్సర్లు) అర్ధశతకం చేశాడు.

అయితే భారత బౌలర్లను కాచుకుని రెండు రోజులు బంగ్లా బ్యాటర్లు ఏ మేరకు నిలుస్తారనేదే ఆసక్తికరం. చివరి రెండు రోజుల ఆటలో వరుణుడు ఎంట్రీ ఇచ్చే అవకాశం ఉంది. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 81/3తో మూడో రోజు ఆటను ప్రారంభించిన టీమిండియా రెండో ఇన్నింగ్స్‌ను 287/4 స్కోరు వద్ద డిక్లేర్ చేసింది. శుభ్‌మన్ గిల్ (119 నాటౌట్: 176 బంతుల్లో, 10 ఫోర్లు, 4 సిక్సర్లు), రిషభ్ పంత్ (109: 128 బంతుల్లో, 13 ఫోర్లు, 4 సిక్సర్లు) శతకాలతో కదం తొక్కారు.

పంత్ 124 బంతుల్లో, గిల్ 161 బంతుల్లో మూడంకెల స్కోరు అందుకున్నారు. కేఎల్ రాహుల్ (22 నాటౌట్‌ 19 బంతుల్లో, 4 ఫోర్లు) అజేయంగా నిలిచాడు. బంగ్లా బౌలర్లలో మెహది హసన్ మిరాజ్ రెండు వికెట్లు, తస్కిన్, నహిద్ తలో వికెట్ తీశారు. కాగా, మొదటి ఇన్నింగ్స్‌లో భారత్ 376 పరుగులు భారీ స్కోరు చేసింది. రవిచంద్రన్ అశ్విన్ (113), రవీంద్ర జడేజా (86) సత్తాచాటారు. హసన్ మహ్మద్ (5/83) అయిదు వికెట్లు తీశాడు. అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన బంగ్లాదేశ్ 149 పరుగులకే కుప్పకూలింది. షకిబ్ అల్ హసన్ (32) టాప్ స్కోరర్. జస్‌ప్రీత్ బుమ్రా (4/50) నాలుగు వికెట్లు తీశాడు.





## రోహిత్ శర్మ అరుదైన ఘనత

### ఒకే ఏడాదిలో 1000+ పరుగులు..

భారత కెప్టెన్ రోహిత్ శర్మ బంగ్లాదేశ్‌తో తొలి టెస్టు రెండు ఇన్నింగ్స్ ల్లోనూ కలిపి మొత్తం 11 పరుగులే చేశాడు. అయినా తన ఖాతాలో ఓ అరుదైన ఘనతను వేసుకున్నాడు. ఈ ఏడాది 1000 పరుగులు సాధించాడు. 2024 క్యాలెండర్ ఇయర్లో మూడు ఫార్మాట్లలోనూ కలిపి రోహిత్ 27 మ్యాచుల్లో 1,001 పరుగులు చేశాడు. ఇందులో మూడు వన్డేల్లో 157 పరుగులు, 11 టీ20ల్లో 378 పరుగులు, ఏడు టెస్టుల్లో 466 పరుగులు ఉన్నాయి. ఈ క్రమంలో అత్యధిక వయసు కెప్టెన్‌గా ఉంటూ క్యాలెండర్ సంవత్సరంలో వెయ్యికిపైగా పరుగులు చేసిన తొలి ఆటగాడిగా రోహిత్ నిలిచాడు. ప్రస్తుతం రోహిత్ వయసు 37 ఏళ్ల 144 రోజులు.

**అందులో ఐదో స్థానం..**

ఓవరాల్‌గా ఒకే సంవత్సరంలో 1000+ పరుగులు చేసిన జాబితాలో రోహిత్ ఐదో స్థానంలో ఉన్నాడు. శ్రీలంక బ్యాటర్ పాథున్ నిస్సాంక (24 మ్యాచుల్లో 1,164) అగ్రస్థానంలో కొనసాగుతుండగా.. కుశా మెండిస్ (33 మ్యాచుల్లో 1,161), యశస్వి జైస్వాల్ (1,099), కమిందు మెండిస్ 1,028) తర్వాత ఉన్నారు. భారత యువ ఆటగాడు యశస్వి జైస్వాల్ కూడా మరో అరుదైన ఘనత సాధించాడు. పది టెస్టుల్లోనే 1000కి పైగా పరుగులు చేసిన తొలి భారత బ్యాటర్‌గా నిలిచాడు. ప్రస్తుతం అతడు 10 టెస్టుల్లో 1,094 రన్స్ చేశాడు.

# సెంచరీలతో రెచ్చిపోయిన పంత్, గిల్



బంగ్లాదేశ్‌తో తొలి టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో భారత బ్యాటర్లు రిషబ్ పంత్ (109: 128 బంతుల్లో 13 ఫోర్లు, 4 సిక్సు), శుభ్‌మన్ గిల్ (119: 176 బంతుల్లో 10 ఫోర్లు, 4 సిక్సలు) సెంచరీలు చేశారు. పంత్ కిది ఆరో శతకం కాగా.. గిల్ ఖాతాలో ఐదోది. 124 బంతుల్లోనే సెంచరీ మార్క్ ను తాకిన పంత్.. బంగ్లా బౌలర్ మెహిదీకే రిటర్న్ క్యాచ్ ఇచ్చి పెవిలియన్‌కు చేరాడు. దీంతో గిల్‌తో నాలుగో వికెట్‌కు 167 పరుగుల భాగస్వామ్యానికి తెర పడింది. తొలి ఇన్నింగ్స్‌లో డకౌట్ అయిన గిల్.. రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం నాణ్యమైన ఆటతీరు ప్రదర్శించాడు. బంగ్లా పేస్, స్పిన్‌ను ఎదుర్కొని మూడంకెల స్కోరు నమోదు చేశాడు. బంగ్లాపై 158 బంతుల్లో శతకం పూర్తి చేశాడు. పంత్ ఔటైన తర్వాత క్రీజ్‌లోకి వచ్చిన కేఎల్ రాహుల్ (22: 19 బంతుల్లో 4 ఫోర్లు) దూకుడుగా ఆడాడు. దీంతో భారత్ తన రెండో ఇన్నింగ్సు 287/4 స్కోరు వద్ద డిక్లేర్ చేసింది. బంగ్లాదేశ్ ఎదుట 515 పరుగులను టార్గెట్‌గా నిర్దేశించింది. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 376 పరుగులు చేయగా.. బంగ్లాదేశ్ 149 పరుగులకే ఆలౌటైన సంగతి తెలిసిందే.

**ధోనీని సమం చేసిన పంత్**

భారత్ తరఫున వికెట్ కీపర్లలో అత్యధిక సెంచరీలు సాధించిన క్రికెటర్ల జాబితాలో ధోనీని పంత్ సమం చేశాడు. అయితే, ధోనీ 144 ఇన్నింగ్స్ ల్లో ఆరు శతకాలు చేయగా.. పంత్ మాత్రం 58 ఇన్నింగ్స్ ల్లోనే పూర్తి చేయడం గమనార్హం. వీరిద్దరి తర్వాత వృద్ధిమాన్ సాహా 54 ఇన్నింగ్స్ ల్లో 3 సెంచరీలు చేశాడు.

# అశ్విన్ మాస్టర్ మైండ్.. బిత్తరపోయిన బంగ్లాదేశ్



చెపాక్ వేదికగా జరుగుతున్న తొలి టెస్టులో టీమిండియా సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ బంగ్లాదేశ్‌కు చుక్కలు చూపిస్తున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటుతో బంగ్లాకు తన తడాఖా చూపించిన అశ్విన్ రెండో ఇన్నింగ్స్‌లో బంతితో చెలరేగుతున్నాడు. తన మాస్టర్ మైండ్‌తో బంగ్లా బ్యాటర్లను పెవిలియన్‌కు చేర్చుతున్నాడు.

బ్యాటర్ల ఊహకు అందని బంతులు సంధిస్తూ శనివారం ఆట ఆఖరి సెషన్‌లో మూడు వికెట్లు పడగొట్టాడు. అశ్విన్ మ్యాజిక్‌కు రోహిత్ శర్మ టాప్ ఫీల్డింగ్ సెటప్, ఫీల్డర్ల డైవింగ్ క్యాచ్‌లు జతకావడంతో బంగ్లాదేశ్ బ్యాటర్లు నిరాశగా మైదానాన్ని వీడుతున్నారు. కుదురుకున్న ఓపెనర్ షాదాన్ ఇస్లామ్ (35)ను అశ్విన్ తెలివిగా బోల్తా కొట్టించాడు. స్ట్రైట్ డెలివరీ వేస్తూ షాదాన్ ఫ్లిక్ చేసేలా చేశాడు. ఆ తర్వాత మిడ్‌వికెట్‌లో ఉన్న గిల్ గొప్పగా క్యాచ్ పట్టాడు.

ఇక మోమినుల్ హక్ (13)ను అశ్విన్ స్టన్నింగ్ డెలివరీతో క్లీన్ బౌల్డ్ చేశాడు. మోమినుల్ డిఫెన్స్‌ను ఛేదించుకుంటూ బంతిని వికెట్లకు సంధించాడు. ఈ బంతిని చూసి మైదానంలో ఉన్న విరాట్ కోహ్లి ఫిదా అయిపోయాడు. టెస్టుల్లో మోమినుల్‌ను యాష్ ఔట్ చెయ్యడం ఇది నాలుగోసారి. ఆ తర్వాత సిక్సర్ బాది ఊపు మీదున్న ముష్ఫికర్ రహీమ్ (13)ను కూడా అశ్విన్ పెవిలియన్‌కు చేర్చాడు. కేఎల్ రాహుల్ అద్భుతంగా క్యాచ్ అందుకున్నాడు. 11 ఇన్నింగ్స్‌ల్లో ముష్ఫికర్‌ను ఔట్ చేయడం ఇది అయిదో సారి.



# టెస్ట్‌లో బంగ్లా తరపున అతి పెద్ద వయస్కుడిగా రికార్డు అతడిదే!

చెన్నైలోని చెపాక్ వేదికగా భారత్-బంగ్లాదేశ్ తొలి టెస్ట్ మ్యాచ్ జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్ క్రికెట్ చరిత్రలో దేశం తరపున టెస్ట్ మ్యాచ్ ఆడిన అతి పెద్ద వయస్కుడిగా బంగ్లా ఆల్ రౌండర్ షకీబ్ అల్ హసన్ నిలిచాడు. 37 ఏళ్ల 181 రోజుల వయసులో షకీబ్ శనివారం జరుగుతోన్న తొలి టెస్ట్‌లో మూడో రోజు గ్రౌండ్లో అడుగుపెట్టాడు. దీంతో 2008లో 37 ఏళ్ల 180 రోజుల వయసులో ఆడిన మహ్మద్ రఫీక్ పేరిట ఉన్న రికార్డుని అధిగమించాడు.

అలాగే, షకీబ్ టెస్ట్ క్రికెట్లో 4వేలకు పైగా పరుగులతో పాటు 250 వికెట్లు తీసిన ఐదో ఆటగాడిగా నిలిచే ఛాన్స్ ఉంది. ఇప్పటి వరకు 71 టెస్టు ఆడిన ఈ బంగ్లా ఆల్రౌండర్ 4575 పరుగులు చేసి, 242 వికెట్లు తీశాడు. మరో 8 వికెట్లు తీస్తే 250 వికెట్లు పూర్తి చేసుకుంటాడు. దశాబ్దానికి పైగా బంగ్లాదేశ్ జట్టులో కీలక పాత్ర పోషిస్తోన్న షకీబ్, తన కెరీర్లో ఎన్నో రికార్డులను సృష్టించాడు. ప్రధాన ఆల్ రౌండర్‌గా జట్టుకు సహకారం అందిస్తున్నాడు. కాగా ఇంగ్లండ్‌కు చెందిన విల్ ఫ్రెడ్ రోడ్స్ 1930లో 52 ఏళ్ల 165 రోజుల వయసులో చివరి టెస్ట్ ఆడిన అత్యంత వృద్ధ టెస్ట్ క్రికెటర్‌గా ప్రపంచ రికార్డు సృష్టించాడు. అతడి 30 ఏళ్ల టెస్ట్ కెరీర్లో ఎన్నో అద్భుతమైన రికార్డులు ఉన్నాయి. తన సుదీర్ఘ ఫీట్ ల్లో ఇది ఒకటి.

ఇదిలా ఉండగా.. ఆతిథ్య జట్టు భారత్ రెండో ఇన్నింగ్స్ లో 400 పైగా పరుగుల ఆధిక్యాన్ని ప్రదర్శిస్తోంది. శుభ్‌మన్ గిల్, రిషబ్ పంత్లు సంచలన సెంచరీలతో విరుచుపడటంతో బంగ్లా ముంగిట భారీ లక్ష్యం వచ్చి చేరింది. కాగా ఇటీవల జరిగిన శ్రీలంక టెస్ట్ సిరీస్‌లో గాయపడిన షకీబ్, బంగ్లా తుది జట్టులో ఎంపికైనప్పటికీ ఇక్కడ అంతగా రాణించలేకపోతు న్నాడు. దానికి తోడు బంగ్లాదేశ్ పేలవ ప్రదర్శనతో తొలి ఇన్నింగ్స్లో 149 పరుగులకే ఆలౌటైన విషయం తెలిసిందే.

# ఢిల్లీ పీఠంపై అతిషి

## ◆నిరాడంబరంగా ప్రమాణ స్వీకారం



న్యూఢిల్లీ: ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రిగా ఆప్ నాయకురాలు అతిషి ప్రమాణస్వీకారం చేశారు. ఢిల్లీలోని రాజ్ నివాస్‌లో శనివారం లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా అతిషి చేత ప్రమాణం చేయించారు. కాగా, అతిషి ప్రస్తుతం ఆర్థిక, విద్య, పీడబ్ల్యూడీ, రెవెన్యూ సహా పలు కీలక శాఖలకు మంత్రిగా వ్యవహరిస్తున్నారు. అతిషితో పాటు గోపాల్ రాయ్, కైలాశ్ గెహ్లాట్, సౌరబ్ భరద్వాజ్, ఇమ్రాన్ హుస్సేన్, ముకేశ్ అహ్లావత్ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. వీరిలో ముకేశ్ అహ్లావత్ దళిత ఎమ్మెల్యే కాగా, తొలిసారి మంత్రిగా ప్రమాణం చేశారు. ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, అతిషి తల్లిదండ్రులు, ఆప్ ఎమ్మెల్యేలు, పలువురు మంత్రులు పాల్గొన్నారు.

### మూడో మహిళా సీఎం

ఢిల్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అతిషి అరుదైన రికార్డులను సొంతం చేసుకున్నారు. కాంగ్రెస్‌కు చెందిన షీలాదీక్షిత్, బీజేపీకి చెందిన సుష్మా స్వరాజ్ తరువాత ఢిల్లీకి మూడో మహిళా సీఎంగా అతిషి బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం దేశంలో మమతా బెనర్జీ ఒక్కరే మహిళా సీఎం కాగా, రెండో సీఎంగా అతిషి నిలిచారు. అంతేకాదు, ఢిల్లీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన అతిషి అతి పిన్న వయస్కురాలు (43) కావడం విశేషం.

సలహాదారు పదవి నుంచి మంత్రి స్థాయికి ఎదిగిన అతిషి అతి చిన్న వయసులోనే అత్యధిక శాఖలు నిర్వహించిన మహిళగా ఖ్యాతి పొందారు. ఆప్ వ్యవస్థాపక సభ్యులలో ఒకరిగా పార్టీ విధానాల రూపకల్పనలోనూ కీలకపాత్ర పోషించారు. 2013లో ఆప్‌లో చేరిన అతిషి అదే ఏడాది పార్టీ ప్రణాళిక ముసాయిదా కమిటీలో సభ్యురాలిగా వ్యవహరించారు. 2020లో కల్కాజీ నుంచి గెలుపొందారు. గత ఏడాది ఫిబ్రవరిలో డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా అరెస్టయిన సంక్షోభ పరిస్థితుల్లో ఆమె మంత్రి పదవిని చేపట్టారు. అత్యంత కీలకమైన మంత్రిత్వ శాఖలను చేపట్టిన అతిషి సీఎం జైలుకెళ్లినప్పుడు అటు ప్రభుత్వాన్ని, ఇటు పార్టీని ఏకతాటిపై నడిపారు.

ఇదిలావుండగా ఢిల్లీ మద్యం విధానం కేసులో అరెస్టయిన కేజ్రీవాల్ ఇటీవల బెయిల్‌పై విడుదలైన సందర్భంగా సీఎం పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఢిల్లీ ప్రజలు తాను నిజాయితీపరుడినని సర్టిఫికెట్ ఇచ్చేవరకూ సీఎం పదవిని చేపట్టబోనని ఆయన ప్రతినబూనారు. ఈ మేరకు కేజ్రీవాల్ తన పదవికి రాజీనామా చేయడంతో ఆయన వారసురాలిగా అతిషి సీఎం బాధ్యతలు చేపట్టారు.

# ఎట్టకేలకు పాక్షికంగా విధుల్లో చేరిన కోల్‌కతా డాక్టర్లు

## ◆కోల్‌కతా డాక్టర్‌పై హత్యాచారం ఘటన




కోల్‌కతా: దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన డాక్టర్ హత్యాచారం ఘటనపై గత 42 రోజులుగా నిరసన చేపడుతున్న అక్కడి జూనియర్ డాక్టర్లు ఎట్టకేలకు తమ విధుల్లో చేరారు. తమ డిమాండ్లను నెరవేర్చుతామని మమతా బెనర్జీ సర్కార్ అంగీకరించిన నేపథ్యంలో పాక్షికంగా సమ్మెను విరమిస్తున్నట్లు గురువారం రాత్రి వైద్యులు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శనివారం వారు విధుల్లో చేరారు.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉదయం జూనియర్ వైద్యులు పాక్షికంగా తమ విధుల్లో చేరారు. అయితే అత్యవసర వైద్య సేవలకు మాత్రమే హాజరయ్యారు. ఔట్ పేషెంట్ విభాగం (ఓపీడీ)లో విధులకు మాత్రం దూరంగా ఉన్నారు. 'మేము ఇవాళ పాక్షికంగా మా విధుల్లోకి చేరాం. మా సహోద్యోగులు ఈ ఉదయం నుంచి అత్యవసర సేవల్లో మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు' అని ఓ వైద్యుడు తెలిపారు. హత్యాచార ఘటనపై తమ నిరసన కొనసాగుతుందని స్పష్టం చేశారు.

ఇదిలావుండగా వైద్యురాలిపై హత్యాచార ఘటనను నిరసిస్తూ 40 రోజులకు పైగా కోల్‌కతా వైద్యులు ఆందోళన బాట పట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వైద్య సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో వైద్యుల ఆందోళనకు దిగొచ్చిన ప్రభుత్వం వారిని చర్చలకు పిలిచింది. ఈ క్రమంలో రెండు దఫాలుగా వైద్యులు, ప్రభుత్వం మధ్య చర్చలు జరిగాయి. ఈ చర్చలో వైద్యుల డిమాండ్లను పరిష్కరించేందుకు సీఎం మతమతా బెనర్జీ అంగీకారం తెలిపారు.

ఇందులో భాగంగానే కోల్‌కతా నగర పోలీస్ కమిషనర్‌గా వినీత్ గోయల్‌ను బదిలీ చేశారు. నూతన కమిషనర్‌గా మనోజ్ కుమార్ వర్మను నియమించారు. అదేవిధంగా మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కౌస్తవ్ నాయక్, హెల్త్ సర్వీస్ డైరెక్టర్ దేవాశిష్ హల్దేర్‌లపై కూడా వేటు వేశారు. ఆ తర్వాత రెండో విడతగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మనోజ్ పంత్‌తో వైద్యులు బుధవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆందోళన విరమిస్తున్నట్లు వైద్యులు ప్రకటించారు. పాక్షికంగా సమ్మెను విరమిస్తున్నట్లు గురువారం రాత్రి ప్రకటించారు.

# మణిపూర్‌లోకి భారీగా ప్రవేశించిన తీవ్రవాదులు

## ◆ నిఘా సంస్థ హెచ్చరిక



ఇంఫాల్, సెప్టెంబర్ 21: పొరుగునున్న మయన్మార్ నుంచి భారత్‌లోని ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లోకి భారీగా కుకీ తీవ్రవాదులు ప్రవేశించారని నిఘా సంస్థ స్పష్టం చేసింది. దాదాపు 900 మంది కుకీ తీవ్రవాదులు మణిపూర్‌లోకి ప్రవేశించారని తెలిపింది. 30 మంది సభ్యులుగా ఒక్కో బృందం భారత్‌లోకి ప్రవేశించిందని పేర్కొంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వీరంతా తలదాచుకున్నారని చెప్పింది.

సెప్టెంబర్ చివరి వారంలోగా మెయితీ తెగవారిపై వీరంతా దాడి చేసే అవకాశాలున్నాయని పేర్కొంది. మణిపూర్‌లో ప్రవేశించిన ఈ తీవ్రవాదులంతా డ్రోనులు, ప్రొజెక్టైల్స్, మిసైల్స్, అటవీ ప్రాంతంలో యుద్ధవ చేయడంలో శిక్షణ పొందారని వివరించింది. ఈ నేపథ్యంలో చాలా అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వానికి సూచించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి నిఘా సంస్థ నివేదిక అందజేసింది. ఈ నివేదికను ఏ మాత్రం అలక్ష్యం చేయకుండా చాలా అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వానికి నిఘా సంస్థ స్పష్టం చేసింది.

ఇదిలావుండగా దీనిపై మణిపూర్ భద్రతా సలహాదారు కులదీప్ సింగ్ స్పందించారు. నిఘా సంస్థ అందించిన నివేదికతో అప్రమత్తమైనట్లు తెలిపారు. ఇది నూటికి నూరు శాతం వాస్తవమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో డ్రోనులు ఎగరవేతపై నిషేధం ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. భద్రతా సంస్థలు సైతం డ్రోనులు ఎగర వేయకూడదని తెలిపారు. ఓ వేళ డ్రోనులు ఎగరవేయాలంటే ప్రభుత్వ అనుమతి తప్పని సరి అని కులదీప్ సింగ్ స్పష్టం చేశారు. అలాగే రాష్ట్రంలోని అన్ని జిల్లాతోపాటు మయన్మార్, మణిపూర్ సరిహద్దు జిల్లాలోని ఎస్పీలకు సైతం ఈ నిఘా సంస్థ అందజేసిన నివేదికను పంపినట్లు తెలిపారు.

ఇంకోవైపు భారత సైన్యంతోపాటు మణిపూర్ పోలీసులు ఇంఫాల్ తూర్పు జిల్లాలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారీగా పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. గతేడాది మేలో మణిపూర్‌లోని మెయితీ, కుకీ తెగల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ ఘర్షణలో 200 మందికిపైగా మరణించారు. వేలాది మంది నిరాశ్రయులయ్యారు.



# ట్రాక్‌పై ఫిష్ ప్లేట్ల తొలగింపు

## ◆ రైళ్ల ప్రమాదానికి దుండగుల దుశ్చర్య

అహ్మదాబాద్: రైళ్లను పట్టాలు తప్పించి ప్రమాదానికి గురి చేసే ప్రయత్నాలు ఇటీవల తరచుగా వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా ఈ తరహా దుండగుల దుశ్చర్య బయటపడింది. రైలు పట్టాలను కలిపి ఉంచే ఫిష్ ప్లేట్‌ను గుర్తుతెలియని వ్యక్తులు తొలగించి వాటిని రైలు పట్టాలపై ఉంచారు. అయితే రైల్వే సిబ్బంది దీనిని గుర్తించడంతో ఆ మార్గంలో రైళ్ల రాకపోకలను నిలిపివేశారు. ఫిష్ ప్లేట్లను తిరిగి బిగించిన తర్వాత రైళ్ల రాకపోకలను పునరుద్ధరించారు. గుజరాత్‌లోని సూరత్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. కిమ్ రైల్వే స్టేషన్ సమీపంలో రైల్వే ట్రాక్ ఫిష్‌ప్లేట్లు, లాక్, బోల్ట్‌లను గుర్తు తెలియని వ్యక్తులు తొలగించారు. వాటిని రైలు పట్టాలపై వరుసగా ఉంచారు.

కాగా, ఉత్తరప్రదేశ్ మార్గంలోని రైలు పట్టాలు తనిఖీ చేసే రైల్వే గ్రౌండ్ సిబ్బంది దీనిని గుర్తించినట్లు పశ్చిమ రైల్వేకు చెందిన వడోదర డివిజన్ అధికారి తెలిపారు. దీంతో రైళ్ల రాకపోకలను కొంతసేపు నిలిపివేసినట్లు చెప్పారు. రెండు పట్టాలను జాయింట్ చేసే ఫిష్‌ప్లేట్లను తిరిగి బిగించిన తర్వాత రైళ్ల రాకపోకలను పునరుద్ధరించినట్లు వెల్లడించారు. దీనికి సంబంధించిన వీడియో క్లిప్‌ను విడుదల చేశారు.

# ఆరేళ్లలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

## ◆ఎస్ అండ్ పీ గ్లోబల్ సంస్థ వెల్లడి

న్యూఢిల్లీ: మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించడానికి భారత్ మరో అడుగు దూరంలోనే ఉందని ఎస్ అండ్ పీ గ్లోబల్ సంస్థ శనివారం తెలిపింది. 2030-31 నాటికి ఈ గమ్యాన్ని భారత్ చేరుకుంటుందని తెలిపింది. 2024 ఆర్థిక సంవత్సరంలో దేశ వృద్ధి 8.2 శాతంగా ఉంటుందని నివేదిక అంచనా వేసింది. ఆర్థిక వేగాన్ని కొనసాగించడంలో కొనసాగుతున్న సంస్కరణల ప్రాముఖ్యతను సంస్థ తెలియజేసింది.



వ్యాపార లావాదేవీలను, లాజిస్టిక్‌లను మెరుగుపరచడం, ప్రైవేట్‌రంగ పెట్టుబడులను ఆకర్షించడం, ప్రభుత్వ మూలధనంపై ఆధారపడటాన్ని తగ్గించాలని సంస్కరణలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. దీర్ఘకాలిక వృద్ధి, పోటీతత్వాన్ని పెంపొందించడానికి నిర్మాణాత్మక మార్పులు కీలకంగా మారతాయని గ్లోబల్ నొక్కిచెప్పింది. భారత్ ఈక్విటీ మార్కెట్లు కూడా బలమైన వృద్ధి దిశగా పయనిస్తున్నాయని తెలిపింది. భారత ప్రభుత్వ బాండ్లలో విదేశీ పెట్టుబడులు పెరగడాన్ని నివేదిక ఎత్తిచూపింది. వాణిజ్య అవకాశాలను పెంపొందించుకోవడానికి దేశానికి అనేక సౌలభ్యాలున్నాయి. వాటిల్లో ఓడరేవులు ఒకటి.

తీరప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పిస్తే వాణిజ్య అవకాశాలు మరింతగా పెరిగి.. దేశ ఆర్థిక వ్యవస్థకు తోడ్పడుతుందని సంస్థ వెల్లడించింది. భారతదేశ వాణిజ్యంలో దాదాపు 90 శాతం సముద్ర మార్గాల ద్వారానే జరుగుతున్నందున ఎగుమతులు, దిగుమతులు పెరగడానికి మౌలిక వసతుల కల్పన ప్రాధాన్యాన్ని వివరించింది. పెరుగుతున్న ఇంధన అవసరాలను ప్రస్తావిస్తూ.. పునరుత్పాదక, కాలుష్య రహిత ఇంధనాల వాడకంవైపు భారత్ పయనిస్తోందని చెప్పింది. ఈ మార్పు దేశ ఇంధన భద్రతను దాని వాతావరణ లక్ష్యాలతో సమతుల్యం చేయడానికి కీలకమైందిగా పేర్కొంది. వ్యవసాయంలో మౌలిక సదుపాయాలు కల్పించడం, ఉత్పాదకతను మెరుగుపరచడానికి అధునాతన సాంకేతికతలు అందుబాటులోకి వస్తున్నాయని వివరించింది. అయితే ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వం, నీటిపారుదల, ఆహార నిల్వ, పంపిణీకి సంబంధించిన కీలక సవాళ్లను భారత్ ఎదుర్కొంటుందని చెప్పింది.

# పోలీస్ స్టేషన్‌లోనూ మహిళలకు రక్షణ కరవు

## ◆ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్ విమర్శ



భువనేశ్వర్: పోలీస్ స్టేషన్‌లో కూడా మహిళలకు రక్షణ లేదని ఒడిశా మాజీ సీఎం, బీజేడీ అధ్యక్షుడు నవీన్ పట్నాయక్ విమర్శించారు. రాజ్‌భవన్‌లో ప్రభుత్వ ఉద్యోగులను కొట్టడం బాధాకరమని అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవంటూ బీజేపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. శనివారం బీజేడీ ప్రధాన కార్యాలయం శంఖ భవన్‌లో కేంద్రపారా, గజపతి జిల్లాల పార్టీ నేతలతో నవీన్ పట్నాయక్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఒడిశాలో శాంతి భద్రతలు దిగజారడంపై ఆందోళన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 15న ఆర్మీ అధికారికి కాబోయే భార్యను భరత్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో కొట్టి లైంగికంగా వేధించడాన్ని ఆయన ప్రస్తావించారు. 'భువనేశ్వర్‌లోని పోలీస్ స్టేషన్ల లోపల కూడా మహిళలకు భద్రత లేకపోవడం, రాజ్‌భవన్‌లో ప్రభుత్వ అధికారిని గవర్నర్ కుమారుడు కొట్టడం బాధాకరం. దీనినిబట్టి రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవని తెలుస్తోంది' అని అన్నారు.



# అమెరికాలో మోదీ ఈవెంట్‌కు భారీ ఏర్పాట్లు

అమెరికాలోని న్యూయార్క్ సెప్టెంబర్ 22న 'మోదీ&యూఎస్ ప్రోగ్రెస్' టుగెదర్' కార్యక్రమం నిర్వహించనున్నారు. కాగా ఈ ఈవెంట్‌కు పెద్దఎత్తున ఏర్పాట్లుచేస్తున్నట్లుగా ఇండో-అమెరికన్ కమ్యూనిటీ ఆఫ్ యూఎస్ఏ పేర్కొంది. దీనికి నసావు వెటరన్స్ మెమోరియల్ కొలీజియం వేదిక కానుంది. ఈ కార్యక్రమానికి దాదాపు 14వేల మంది హాజరవనుండగా, పెద్దసంఖ్యలో సెలబ్రిటీలు రానున్నారని సమాచారం. 500 మంది కళాకారులు, 350 మంది వాలంటీర్లు, 85 మీడియా వర్గాలు, 40కి పైగా అమెరికా రాష్ట్రాలు ఈ కార్యక్రమానికి ప్రాతినిధ్యం వహించనున్నాయని నిర్వాహకులు వెల్లడించారు. ప్రవాస భారతీయులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించనున్నారు.

ఈ ఈవెంట్‌లో "ఎకోస్ ఆఫ్ ఇండియా ఏ జర్నీ ఆఫ్ ఆర్ట్ అండ్ ట్రెడిషన్" నిర్వహించనున్నామని ఈవెంట్ కీలక నిర్వాహకుడు సుహాగ్ శుక్లా అన్నారు. ఈ కార్యక్రమం కోసం రెండు వేదికలు ఏర్పాటుచేశామన్నారు. ప్రధాన వేదికపై గ్రామీ అవార్డ్ నామినీ చంద్రికా టాండన్, స్టార్ వాయిస్ ఆఫ్ ఇండియా విజేత ఐశ్వర్య మజుందార్ సహా 382 మంది జాతీయ, అంతర్జాతీయ కళాకారులు వివిధ సాంస్కృతిక కళలు ప్రదర్శించనున్నారని పేర్కొన్నారు. మరో వేదికపై 117 మంది కళాకారుల విశిష్ట ప్రదర్శనలతో కొలిజియంలోకి ప్రవేశించిన వారిని అలరిస్తారని తెలిపారు. 30కి పైగా శాస్త్రీయ, జానపద, ఆధునిక ఫ్యూజన్ ప్రదర్శనలు ఉంటాయన్నారు.

కాగా తొలిసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం 2014లో మోదీ న్యూయార్క్ జరిగిన భారీ కమ్యూనిటీ సమావేశానికి హాజరయ్యారు. ప్రఖ్యాత మాడిసన్ స్క్వేర్ గార్డెన్లో ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం 2019లో టెక్సాస్లోని హ్యూస్టన్లోని NRG స్టేడియంలో జరిగిన మెగా కమ్యూనిటీ ఈవెంట్లో పాల్గొని ప్రసంగించారు. అప్పటి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సైతం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జపాన్‌కు భారీ వరద ముప్పు

*- ఎమర్జెన్సీ హెచ్చరిక జారీ చేసిన ప్రభుత్వం*



ఈ ఏడాది ఆరంభంలో సంభవించిన భారీ భూకంపం నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న జపాన్‌పై మరోసారి ప్రకృతి ప్రకోపం చూపిస్తోంది. గత కొన్ని రోజులుగా అక్కడ భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో కొండచరియలు విరిగి పడటంతో పాటు నదులు పొంగిపొర్లుతున్నాయి. ఫలితంగా వరదల ముప్పు పొంచి ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది.

మధ్య జపాన్లోని నాలుగు నగరాల్లో వర్షాలు తీవ్రంగా కురుస్తున్నాయి. ఇషికావా ప్రాంతంలో కనీసం 12 నదులు నీటిమట్టాన్ని దాటి ప్రమాదకరస్థాయిలో ప్రవహిస్తున్నాయి. ఇప్పటికే లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వర్షాల కారణంగా కొన్ని చోట్ల కొండచరియలు సంభవించాయి. వేలాది ఇళ్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. రానున్న 24 గంటల్లో కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఎమర్జెన్సీ హెచ్చరిక జారీ చేసింది. అధికారుల ఆదేశాలతో వాజిమా నగరంలో 18వేల మంది, సుజులో 12వేల మంది, నిగాటాలో 16వేల మంది సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్తున్నారు.

ఈ ఏడాది నూతన సంవత్సరం రోజునే జపాన్ లో 7.5 తీవ్రతతో భారీ భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. దాని కారణంగా 200 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఆ భూకంపానికి నోటో ద్వీపకల్పంలోని వాజిమా, సుజు నగరాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ఈ ప్రాంతాల్లో వందలాది భవనాలు నేలకూలాయి.

# గ్రీన్‌కార్డుదారులకు అమెరికా శుభవార్త

*వ్యాలిడిటీ గడువు పొడిగింపు*




అమెరికాలో శాశ్వత నివాసం పొందుతున్న గ్రీన్‌కార్డుదారులకు అక్కడి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఈ పర్మనెంట్ రెసిడెంట్ కార్డుల వ్యాలిడిటీ కాలాన్ని మరింత పొడిగించింది. గతంలో గ్రీన్‌కార్డు గడువు తీరినప్పటికీ.. మరో 24 నెలల పాటు దాని వ్యాలిడిటీ పొడిగించేవారు. ఇప్పుడు దీన్ని 36 నెలలకు పెంచినట్లు అమెరికా పౌరసత్వ వలస సేవల సంస్థ వెల్లడించింది. దీంతో గ్రీన్‌కార్డు రెన్యువల్ కోసం ప్రయత్నిస్తున్న వారికి ఊరట లభించినట్లైంది.

సాధారణంగా అమెరికాలో గ్రీన్‌కార్డులు పొందినవారు ప్రతీ పదేళ్లకోసారి రెన్యువల్ చేసుకోవాలి. ఇందుకోసం కార్డు గడువు తీరిపోయే కాలానికి ఆరు నెలల ముందే ఐ-90 ఫామ్‌ను సమర్పించాలి. రెన్యువల్ కోసం దరఖాస్తు చేసుకున్నవారికి కార్డు వ్యాలిడిటీని 24 నెలలు పొడిగిస్తూ రిసీట్ నోటీసు ఇస్తారు. దీంతో గ్రీన్‌కార్డు గడువు తీరిపోయినా.. ఈ నోటీసుతో వారికి చట్టబద్ధమైన నివాస హోదా కొనసాగుతుంది. కొత్త కార్డు జారీ అయ్యే వరకు ఉద్యోగాలు, ప్రయాణాల సమయంలో వారు దాన్ని లీగల్ స్టేటస్ ప్రూఫ్గా వినియోగించుకోవచ్చు.

తాజాగా ఈ గ్రీన్‌కార్డు అదనపు వ్యాలిడిటీని 36 నెలలకు పెంచుతూ అమెరికా నిర్ణయం తీసుకుంది. దీంతో కొత్త కార్డుల కోసం వేచిచూసే వారు మరింతకాలం చట్టబద్ధంగా శాశ్వత నివాస హోదాను కొనసాగించేందుకు వీలు లభించినట్లవు తుంది. అయితే, కండిషనల్ రెసిడెన్సీ తీసుకునేవారి గ్రీన్‌కార్డుల గడువు రెండేళ్లపాటే ఉంటుంది. వీరికి తాజా పొడిగింపు వర్తించదు. వీరు ముందుగా నివాస హోదాపై ఉన్న కండీషన్స్ తొలగించుకునేందుకు దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. కార్డు గడువు తీరే 90 రోజుల్లోపు దీన్ని చేసుకోవాలి. దరఖాస్తు అనుమతి పొందితే.. వారికి 10ఏళ్ల కాలానికి గ్రీన్‌కార్డు లభిస్తుంది.

# హెజ్‌బొల్లాపై దాడులను ఖండించిన ఐక్యరాజ్యసమితి

హెజ్‌బొల్లా లక్ష్యంగా లెబనాన్‌లో ఇజ్రాయెల్ జరిపిన దాడులను ఐక్యరాజ్య సమితి ఖండించింది. ఈ దాడులు అంతర్జాతీయ చట్టాలకు వ్యతిరేకమని, దీన్ని యుద్ధ నేరంగా పరిగణించవచ్చని పేర్కొంది. ఇజ్రాయెల్- హెజ్‌బొల్లా దాడుల నేపథ్యంలో యూఎన్ అత్యవసర సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో పలు కీలక వ్యాఖ్యలు చేసింది.



హానిచేయని పోర్టబుల్ వస్తువుల్లో ట్రాప్ ఉపకరణాలు వినియోగించడం సరికాదని యూఎన్ మానవహక్కుల హైకమిషనర్ వోల్కర్ టర్క్ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలికి తెలిపారు. ఉద్దేశపూర్వకమైన హింసకు పాల్పడటం యుద్ధం కిందకే వస్తుందని పేర్కొన్నారు. ఈ పేలుళ్ల వల్ల సాధారణ ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారని అన్నారు. ఈ ఘటనలు తనను కూడా ఎంతో భయాందోళనకు గురిచేశాయని వోల్కర్ వెల్లడించారు. ఈ దాడులు యుద్ధానికి మరింత ఆజ్యం పోస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. కమ్యూనికేషన్ సాధనాలను ఆయుధాలుగా మార్చడాన్ని వోల్కర్ తీవ్రంగా ఖండించారు.

**'దౌత్యపరమైన పరిష్కారానికే ఇష్టపడుతున్నాం'**

హెజ్‌బొల్లాలో వాకీటాకీల, పేజర్ల పేలుళ్ల ఘటనపై స్పందించేందుకు యూఎన్‌లోని ఇజ్రాయెల్ రాయబారి డానీ డానన్ నిరాకరించారు. కానీ, లెబనాన్‌లోని హెజ్‌బొల్లాతో యుద్ధం చేయాలనే ఉద్దేశం తమకు లేదని పేర్కొన్నారు. ఈ దాడులను కొనసాగించలేమని డానన్ తెలిపారు. ఇజ్రాయెల్ దౌత్యపరమైన పరిష్కారాన్ని ఇష్టపడుతుందని, ఈ దాడులు తీవ్రతరం కాకుండా నిరోధించాలని తాను కోరుకుంటున్నట్లు వెల్లడించారు.

ప్రతీకార దాడులు

బీరుట్ దాడికి ముందు ఇజ్రాయెల్, హెజ్‌బొల్లాలు దాడులు, ప్రతిదాడులు చేసుకున్నాయి. గురువారం దక్షిణ లెబనాన్‌లోని వంద రాకెట్ లాంచర్లలో ఉన్న 1000 రాకెట్లను యుద్ధ విమానాలతో ధ్వంసం చేసినట్లు ఇజ్రాయెల్ సైన్యం ఐడీఎఫ్ వెల్లడించింది. అలాగే హెజ్‌బొల్లా స్థావరాలపైనా విరుచుకుపడినట్లు పేర్కొంది. ఈ దాడిలో హెజ్‌బొల్లా నం.2 ఇబ్రహీం అకీల్ హతం అయినట్లు తెలుస్తోంది. అకీల్‌తోపాటు మరో 12 మంది సీనియర్లు ప్రాణాలు కోల్పోయారని సమాచారం. అంతేకాదు ఇజ్రాయెల్ వైమానిక దాడిలో 60 మందికి పైగా గాయపడ్డారు. అయితే ఇబ్రహీం మృతిని హెజ్?బొల్లా ఇంకా ధ్రువీకరించలేదు. కానీ ఇజ్రాయెల్ దాడులకు ప్రతీకారంగా ఉత్తర ఇజ్రాయెల్‌పై హెజ్‌బొల్లా 140 రాకెట్లను ప్రయోగించింది.

# మెక్సికోలో డ్రగ్స్ ముఠాల మధ్య ఘర్షణ : 53 మంది మృతి

## మరో 51 మంది గల్లంతు

ప్రపంచ దేశాల్లో అత్యంత హింసాత్మకమైన సినాలోవా కార్టెల్‌లో డ్రగ్స్ ముఠాల మధ్య కొంతకాలంగా తీవ్ర ఘర్షణలు జరుగుతున్నాయి. మెక్సికోలో సినాలోవా రాష్ట్రంలో జరుగుతోన్న ఈ గ్యాంగ్వార్‌లో ఇప్పటివరకు 53 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 51 మంది ఆచూకీ గల్లంతైనట్లు స్థానిక అధికారులు శుక్రవారం తెలిపారు. జులైలో డ్రగ్ డాన్ ఇస్మాన్ ఎల్మాయో జంబాడ అరెస్టు నేపథ్యంలో మొదలైన ఈ హింసను కట్టడి చేయలేక అధికారులు తలలు పట్టుకుంటున్నారు..

కార్టెల్‌కు చెందిన మరో గ్రూప్ సీనియర్ సభ్యుడు ఒకరు తనను కిడ్నాప్ చేసి, తన ఇష్టానికి వ్యతిరేకంగా అమెరికాకు తరలించారని జంబాడా ఆరోపించాడు. ఈ మెక్సికన్ డ్రగ్ లార్డ్ ఇస్మాయిల్ 'ఎల్ మాయో' జంబాడ, జోక్విన్ ఎల్ చాపోతో కలిసి 2017లో సినాలోవా కార్టెల్‌కు పునాది వేశారు. కొద్దికాలానికి ఎల్ చాపో అరెస్టయ్యాడు. అనంతరం చాపో నలుగురు కుమారులు ట్రాఫికింగ్ మాఫియాలో పడ్డారు. 'లాస్ చాపిటోస్' లేదా లిటిల్ చాపిటోస్‌గా పేరుపొందిన నలుగురు సోదరులు అమెరికాకు



పెంటానికల్ డ్రగ్‌ను ఎగుమతి చేసే అతిపెద్ద ఎగుమతిదారులుగా పేరు పొందారు. మాయో ఆరోపణలు చేసింది ఈ లాస్ చాపిటోస్ సీనియర్ సభ్యుడిపైనే. జులై ఎల్ మాయో అమెరికాలో అరెస్టయ్యాడు.

అప్పటినుంచి కార్టెల్‌లోని గ్రూప్ సభ్యుల మధ్య ఘర్షణలు జరుగుతున్నాయి. ఇప్పటివరకు 40 మందిని అరెస్టు చేసినట్లు సినోలోవా గవర్నర్ రూబెన్ రోచా మోయా వెల్లడించారు. ఇక హింసను కట్టడి చేయడం మెక్సికో మిలిటరీకి కష్టసాధ్యంగా మారింది. సినాలోవా మాజీ డాన్ 'ఎల్ చాపో' కుమారుడు, లాజ్ చాపిటోస్ నాయకుడు ఇవాన్ ఆర్చివల్లో గుజ్మాన్ రక్షణను చూస్తోన్న కీలక వ్యక్తిని అరెస్టు చేసినట్లు వార్తలు వచ్చాయి.

తమ దేశంలో హింసకు అమెరికా కూడా ఓ కారణమని మెక్సికో అధ్యక్షుడు ఆండ్రెస్ మాన్యుయెల్ లోపెజ్ ఒబ్రదార్ విమర్శలు చేశారు. జంబాడాను అరెస్టు చేసేందుకు వారు చేసిన ఆపరేషన్ ను ఉద్దేశిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. ముందస్తు లొంగుబాటు గురించి.. యూఎస్ అధికారులు, జోక్విన్ లోపెజ్ గుజ్‌మాన్ మధ్య చర్చలు జరిగాయని వార్తలు వచ్చాయి. అతడే ఎల్ మాయోను కిడ్నాప్ చేశాడు. అమెరికా అధికారులు మాయోతో పాటు అప్పుడు గుజ్‌మాన్‌ను కూడా అదుపులోకి తీసుకున్నారు. లొంగుబాటు గురించి జరిగిన చర్చలను యూఎస్ అధికారులు అనధికారికంగా ధ్రువీకరించారు. కానీ మెక్సికోలోని యూఎస్ అంబాసిడర్ మాత్రం.. అమెరికా గడ్డపై జంబాదాను చూసి తమ అధికారులు షాక్ అయ్యారని వెల్లడించడం గమనార్హం. జంబాదా కిడ్నాప్ తమ సిబ్బంది ప్రమేయం లేదని తెలిపారు.